




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

గ్రేటర్ హైదరాబాద్

మంగళవారం 3 ఫిబ్రవరి 2026 పేజీలు 10


# పాదచారుల భద్రతే లక్ష్యం

**సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్, ఐపీఎస్., రాయదుర్గం-టీ హబ్ మార్గంలో తొలి దశ స్కైవాక్ నిర్మాణ ప్రతిపాదనలు**



రాయదుర్గం,మేజర్ న్యూస్ : సైబరాబాద్ ఐటీ కారిడార్‌లో పాదచారుల భద్రత కోసం, ట్రాఫిక్ రద్దీని గణనీయంగా తగ్గించాలనే లక్ష్యంతో రాయదుర్గం మెట్రో స్టేషన్ నుంచి టీ హబ్ వరకు తొలి దశ స్కైవాక్ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపనున్నారు. ఈ నేపథ్యంలో సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్, ఐపీఎస్., నేతృత్వంలో అధికారుల బృందం సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించింది. ఈ స్కైవాక్ రాయదుర్గం మెట్రో స్టేషన్ నుంచి ఐకియా ఫ్లైఓవర్, ఐఓసీఎల్ మీదుగా టీ హబ్ వరకు విస్తరించనుంది. ఐటీ కంపెనీలు, కార్యాలయాలు అధికంగా ఉన్న ఈ ప్రాంతంలో పాదచారుల రాకపోకలు ఎక్కువగా ఉండటంతో పాటు ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంది. స్కైవాక్ నిర్మాణంతో వాహనాల రాకపోకలు సజావుగా సాగడం తో పాటు పాదచారులకు ప్రమాదాలు లేకుండా రహదారి దాటే వీలు కలగనుంది. ఈ ప్రాజెక్టు పూర్తయితే ట్రాఫిక్ రద్దీ సుమారు 30 శాతం వరకు తగ్గే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈ ప్రాజెక్టును ఎస్సీ ఎస్సీ సహకారంతో వివిధ సంస్థల భాగస్వామ్యంతో చేపట్టనున్నాయి. తొలి దశలో సుమారు 500 మిగతా 2లో

# బీసీలం ఏకమై బిజెపిని గద్దె దించుతాం

- దేశవ్యాప్తంగా కుల గణన హామీని తప్పితే దేశ వ్యాప్తంగా అగ్గి రాజేస్తాం
- ఇచ్చిన గెజిట్ నోటిఫికేషన్‌ను తక్షణమే సవరించి ఓబీసీ కాలమ్ చేర్చాలి
- దేశవ్యాప్తంగా సమగ్ర కుల గణనపై ప్రస్తుత బడ్జెట్ పార్లమెంట్ సమావేశాల్లో ప్రత్యేక చర్చ పెట్టాలి
- బీసీల గణన చేయకపోతే 27 మంది ఓబీసీ కేంద్ర మంత్రులు రాజీనామా చేయాలి
- బీసీ ప్రస్తావనలేని కేంద్ర గెజిట్ నోటిఫికేషన్ ప్రతులను చించి నిరసన
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : వచ్చే ఏప్రిల్ ఒకటి నుండి దేశవ్యాప్తంగా జరగనున్న జాతి జనగణనలో బీసీ కుల గణన చేపట్టకుంటే అందరం ఏకమై బిజెపి ప్రభుత్వాన్ని ఢిల్లీ గద్దె దింపుతామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. బీసీ కుల గణన పట్ల కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై వెనక్కి తగ్గొద్దని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో సోమవారం బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి అధ్యక్షతన మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ గుజ్జ కృష్ణ తో కలిసి జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడారు . బీసీల మూడు దశాబ్దాల పోరాటల ఫలితంగా గత సంవత్సరం ఏప్రిల్ 30 న ఢిల్లీలో భారత ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ మిగతా 2లో

## ప్రజావాణి అర్జీలకు

# సత్వర పరిష్కారం చూపాలి



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు, విన్నపాలను సత్వరమే పరిష్కరించాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ , అదనపు కమిషనర్ లు , విభాగాల ఉన్నతాధికారులతో కలిసి ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులు స్వీకరించారు. ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి సత్వర పరిష్కారానికి సంబంధిత అధికారులకు కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ మాట్లాడుతూ... ప్రజల విన్నపాలు,ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు . కార్యక్రమంలో అదనపు కమిషనర్‌లు రఘు ప్రసాద్, వేణు గోపాల్, సత్యనారాయణ, మంగతాయారు, చీఫ్ ఇంజనీర్ (నిర్వహణ) సహదేవ్ రత్నాకర్,అదనపు సీసీపీ జోన్‌లు రంజిత్ కుమార్, వెంకన్న, బి ప్రదీప్ కుమార్, జాయింట్ కమిషనర్ రెవెన్యూ మరియు జేసీ (పరిపాలన) జయంత్ తదితరులు పాల్గొన్నారు. .

# ప్రజల భద్రతకే ప్రాధాన్యం

**ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్**



జీడిమెట్ల మేజర్ న్యూస్ : ప్రజల భద్రతకే ప్రాధాన్యం అని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. సోమవారం 131 కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని పద్మనగర్ ఫేజ్--1 ప్రాంతంలో సుమారు రూ.4.50 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ మాట్లాడుతూ కాలనీవాసులకు మౌలిక వసతుల కల్పనతో పాటు వారి భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తూ సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేసిన సంక్షేమ సంఘం సభ్యులను అభినందించారు. సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల కాలనీ మొత్తం నిఘా నీడలోకి వచ్చి, భద్రత మరింత బలపడుతుందని తెలిపారు. సంక్షేమ సంఘం సభ్యులకు కాలనీవాసులు పూర్తి మద్దతుగా నిలిచి ఐక్యతతో ముందుకు సాగితే కాలనీ వేగవంతంగా అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మిగతా 2లో

# చేవెళ్ల మున్సిపాలిటీలో బీజేపీ ఇంటింటి ప్రచారం

## అభివృద్ధి, పారదర్శక పాలనకే కమలం గుర్తుకు ఓటు : వడ్డేపల్లి రాజేశ్వరరావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : తెలంగాణ మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో చేవెళ్ల మున్సిపాలిటీ బీజేపీ ఎన్నికల ఇంచార్జ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఈ రోజు చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని 15, 16, 17, 18 వార్డుల్లో బీజేపీ అభ్యర్థులు, స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకుని బీజేపీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను కోరారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశ అభివృద్ధిలో చోటుచేసుకున్న మార్పులు, మున్సిపాలిటీల అభివృద్ధికి బీజేపీ తీసుకుంటున్న చర్యలను ప్రజలకు వివరించారు. అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ, "చేవెళ్ల మున్సిపాలిటీలో పారదర్శక పాలన, అభివృద్ధి, ప్రజలకు జవాబుదారీతనంతో కూడిన పాలన కావాలంటే బీజేపీ అభ్యర్థుల విజయం తప్పనిసరి. మున్సిపాలిటీని అవినీతి రహితంగా, అభివృద్ధి పథంలో ముందుకు నడిపించగలిగేది బీజేపీ మాత్రమే" అని స్పష్టం చేశారు. ఈ ఎన్నికల్లో ప్రజలు బీజేపీ అభ్యర్థులకు ఘన విజయం అందించి, కమలం గుర్తుకు ఓటు వేసి అభివృద్ధిని ఆశీర్వదించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల బీజేపీ కంటెస్టెంట్ ఎమ్మెల్యే కేఎస్. రత్నం, సీనియర్ నాయకులు వెంకటరమణారెడ్డి, మున్సిపాలిటీ మాజీ అధ్యక్షులు పాండురంగారెడ్డి, అధ్యక్షులు అనంత్ రెడ్డి, యువ నాయకులు వైభవ్ రెడ్డి, బీజేపీ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థులు మంజుల, వనజ, యాదయ్య, శిరీష తదితరులు పాల్గొన్నారు.

# పాదచారుల భద్రతే లక్ష్యం



**మొదటి పేజీ తరువాయి :** మీటర్ల పొడవు గల స్కైవాక్‌ను నిర్మించనున్నారు. అలాగే టీ హబ్ నుంచి మైండ్ స్పేస్ సీ--గేట్ వరకు సుమారు 400 మీటర్ల పొడవైన అండర్‌పాస్ టన్నెల్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు.ఇండస్ట్రియల్ ఏరియా లోకల్ అథారిటీ (ఐఏఎల్‌ఏ) ద్వారా తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్ (టీజీఐఐసీ) నుంచి ప్రభుత్వానికి ఈ ప్రతిపాదనలు పంపనున్నారు. భవిష్యత్తులో ఈ స్కైవాక్‌ను ఇతర ప్రాంతాలకు విస్తరించేలా ప్రణాళికలు రూపొందించారు.ఈ పనుల పురోగతిని జీహెచ్‌ఎంసీ, టీజీఐఐసీ, ఐఏఎల్‌ఏ ఆధ్వర్యంలో సమన్వయ సమావేశాల ద్వారా క్రమం తప్పకుండా పర్యవేక్షించనున్నారు.సీపీ వెంట కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్ ఐపీఎస్, శేరిలింగంపల్లి ట్రాఫిక్ డీసీపీ రంజన్ రతన్ కుమార్, మాదాపూర్ ట్రాఫిక్ డీసీపీ సాయి కుమార్, ట్రాఫిక్ ఏడీసీపీ హనుమంతరావు, మాదాపూర్ ట్రాఫిక్ ఏసీపీ చంద్రశేఖర్ రెడ్డి, మాదాపూర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ కుమార్, రాయదుర్గం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ పవన్, ఎస్సీఎస్సీ సీఈవో నావెద్, రహేజా మైండ్ స్పేస్, సత్వ, దివ్యశ్రీ, ఫీనిక్స్ గ్రూప్ సంస్థల ప్రతినిధులు ఉన్నారు.



# బీసీలం ఏకమై బిజెపిని గద్దె దించుతాం

**మొదటి పేజీ తరువాయి :**సమావేశంలో జనగణతో పాటు కుల గణన ను కూడా చేపడతామని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ నిర్ణయాన్ని తూచా తప్పకుండా అమలు చేయాల్సిన కేంద్రం పూర్తిగా విస్మరిస్తుందని ఆయన ఆరోపించారు గడిచిన జనవరి 22 న కేంద్ర హోం మంత్రిత్వ శాఖ 33 ప్రశ్నలతో గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిందని ఈ నోటిఫికేషన్ లో 12వ ప్రశ్న లో మీరు ఎస్సీనా, ఎస్టీనా లేదా మీరు ఇతరుల అని అడిగిందని ఇతరులు అన్నచోట ఓబీసీ నా అని ప్రశ్నావళిలో అని అడిగితే కేంద్ర ప్రభుత్వానికి వచ్చే నష్టం ఏముందని ఆయన ప్రశ్నించారు ఓబీసీ కాలాన్ని ప్రత్యేకంగా చేర్చక పోవడం మూలంగా దేశవ్యాప్తంగా ఉన్న 70 కోట్ల మంది బీసీలు తమ అస్తిత్వాన్ని కోల్పోతున్నరని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు బీసీ పదం లేనందుకు నిరసిస్తూ మీడియా సమావేశంలోని గెజిట్ నోటిఫికేషన్ ప్రతులను చించి వేసి తమ నిరసన తెలియజేశారు . ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 16 సార్లు జాతి జనగణన చేపట్టారని, 17వ సారి చేపట్టే జాతి జనగణలో కుల గణన కూడా చేరుస్తామని బీసీలకు హామీ ఇచ్చి ఇప్పుడు మోసం చేయాలని చూస్తే బీసీలు అంతా సంఘటితమై దేశంలో అగ్గి రాజేస్తారని ఆయన హెచ్చరించారు బీసీ కుల గణన చేపట్టకుండా నియోజకవర్గాల పునర్విభజనలో, మహిళా బిల్లు లో బీసీ మహిళలకు సబ్ కోట దక్కదని, దేశంలో 50 శాతం విధించిన పరిమితి ఎత్తివేయరని, బడ్జెట్, విద్యా, ఉద్యోగ రంగాల్లో జనాభా దామాషా ప్రకారం బీసీల వాటా ఒక హక్కుగా చట్టబద్ధంగా దక్కకుండా పోతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు .ప్రస్తుతం జరుగుతున్న బడ్జెట్ పార్లమెంట్ సమావేశాల్లో బీసీ కులగలను పై ప్రత్యేకంగా చర్చ పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. జాతి జనగణలో కులగణపై స్పష్టత ఇవ్వని పక్షంలో కేంద్ర ప్రభుత్వంలో ఉన్న 27 మంది ఓబీసీ మంత్రులు రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు రెండు మూడు రోజుల్లోనే దేశవ్యాప్తంగా ఉన్న 29 రాష్ట్రాల ఓబీసీ సంఘాల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి దేశవ్యాప్తంగా భారత్ బంద్ కానీ, జాతి జన గణన బహిష్కరించే విషయం కానీ చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని జాజుల శ్రీనివాస్ గౌడ్ వెల్లడించారు . ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వాక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు తాటికొండ విక్రమ్ గౌడ్, బీసీ జేఏసీ కో చైర్మన్ ఉప్పరి శేఖర్ సాగర్, దీటి మల్లయ్య, ఈడిగ శ్రీనివాస్ గౌడ్, సత్యరాజు గౌడ్, గూడూరు భాస్కర్ మేరు, విజయలక్ష్మి, కరుణ, ఇంద్రమ్ రజక, శ్రీనివాసచారి తదితరులు పాల్గొన్నారు.

## బౌరంపేట్‌లో ఘనంగా రేణుక ఎల్లమ్మ తల్లి జాతర

### కళ్యాణ మహోత్సవం, మల్లన్న స్వామి జాతరలో ప్రముఖుల ప్రత్యేక పూజలు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని బౌరంపేట్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం, మల్లన్న స్వామి జాతర కార్యక్రమం సోమవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, నిజాంపేట్ అయ్యప్ప స్వామి దేవాలయ చైర్మన్ కోలన్ చంద్రశేఖర్ రెడ్డి హాజరయ్యారు. అలాగే బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాచారం మురళి యాదవ్, మహిపాల్ రెడ్డి, వ్యాపార వేత్తలు శ్రీనివాస్ రావు, కోలన్ నరేందర్ రెడ్డి, కోలన్ రాజ్ మోహన్ రెడ్డి, నర్సింహా రెడ్డి, హరి నారాయణ తదితరులు పాల్గొని రేణుక ఎల్లమ్మ తల్లి, మల్లన్న స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి కృపతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. జాతర సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడగా, గ్రామం మొత్తం పండుగ వాతావరణంతో కళకళలాడింది.

## ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలి : డీసీ శశిరేఖ



చందానగర్,మేజర్ న్యూస్ : మియాపూర్ సర్కిల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 13 ఫిర్యాదులు వచ్చినట్లు డీసీ శశిరేఖ తెలిపారు.అందులో ఇంజనీరింగ్ విభాగంలో 1 , టౌన్ ప్లానింగ్ విభాగంలో 9 , ఎంటమాలజీ 1 ,ఇంజనీరింగ్ 1,శానిటేషన్-02 ,ఫిర్యాదులు అందాయని అధికారులు తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు డిప్యూటీ కమిషనర్ శశిరేఖ సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి మని కరణ్,ఏసిపి రాణి,డీఈ వంశీధర్, ఏఎంఒహెచ్ శ్రీకాంత్ రెడ్డి,ఎస్ ఎస్ శ్రీనివాస్, ఇతర శాఖల అధికారులు శ్రీదేవి, చిన్న, సమీరా, సంజయ్ రెడ్డి,అమృత,ఏ,విజయలక్ష్మి,శివశంకర్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

# ప్రజల భద్రతకే ప్రాధాన్యం

**మొదటి పేజీ తరువాయి :** ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కెఎం.గౌరీష్, ఎస్సై ఏ. వినోద్ కుమార్, వాటర్ వర్క్స్ ఏఈ రవి, కాలనీ అధ్యక్షులు సత్తిరెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్, ప్రధాన కార్యదర్శి దేవేందర్ రెడ్డి, కోశాధికారి ప్రసాద్ రావు, సలహాదారులు సభ్యులు ముత్యాలు, శివనాగిరెడ్డి జయసింహారెడ్డి, కాసింపిరా, సభ్యులు సత్యం, వేణు, కృష్ణారావు, మోహన్, సుబ్బారెడ్డి, రంగసుబ్బయ్య, భాస్కర్ రెడ్డి, రమణారెడ్డి, సందీప్ రెడ్డి, వినోద్ సింగ్, సుబ్బారావు, సురేందర్ రెడ్డి, సంగమేశ్వర రావు, చంద్రమౌళి, బొంబాయి శ్రీనివాస్, ప్రభంజన్ రెడ్డి, నరసింహారెడ్డి చంద్ర, భాస్కర్ చారి, రాజు, వినోద్, సుధాకర్, శివ, కాలనీ మెంబెర్స్ విజయ, సాంబశివరావు, వినోద్ కుమార్, సుధాకర్, గురుబ్రహ్మం, శంకరయ్య, సంజీవరెడ్డి, రామారావు, మూర్తి, వెంకట్ రావు, సూర్యనారాయణ, రమణయ్య, శ్రీనివాస్, సీనియర్ నాయకులు కిషోర్ చారి, పప్పిరెడ్డి సురేందర్ రెడ్డి, శ్రీనాథ్, కళ్యం శ్రీనివాస్ గౌడ్, సుధాకర్ రెడ్డి, వెంకటేష్, దుర్గా రావు, కెపి.వినయ్, రమణా రెడ్డి, ఎండి.నజీర్, అజయ్, మహేష్, ఖలీల్, మధుకర్ రెడ్డి, భగవాన్ రెడ్డి, జయం చారి, రమేష్, అజయ్, ఆంజనేయులు, బొంబాయి శ్రీను, శివా, శ్రీధర్ రెడ్డి, కిరణ్ యాదవ్, సత్యనారాయణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్‌కు మెమొంటో అందజేత

## భువన విజయం గ్రౌండ్ అభివృద్ధికి సహకారానికి కృతజ్ఞతలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కేపిహెచ్బి కాలనీ పరిధిలో భువన విజయం గ్రౌండ్ లో వింటర్ స్పోర్ట్స్ గేమ్స్ విజయవంతంగా నిర్వహించిన సందర్భంగా, ఎంఐజి రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ బృందం జిహెచ్ఎంసి కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ని మర్యాదపూర్వకంగా కలుసుకుని మోమెంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ జి. తిరుపతిరావు, సెక్రెటరీ సమయం నాగప్రసాద్ పాల్గొన్నారు. వింటర్ స్పోర్ట్స్ గేమ్స్‌కు జోనల్ కమిషనర్ ని ముఖ్య అతిథిగా ఆహ్వానించడమే కాకుండా, భువన విజయం గ్రౌండ్ అభివృద్ధికి ఆయన అందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలుపుతూ ఈ సందర్భంగా మోమెంటో అందజేశారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ స్పందిస్తూ, యువతరంలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు ఇలాంటి క్రీడా కార్యక్రమాలు మరింతగా నిర్వహించాలని ఆకాంక్షించారు. పిల్లలు, యువత క్రీడల ద్వారా శారీరక, మానసికంగా దృఢంగా ఎదగాలని ఆయన సూచించారు. అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ భవిష్యత్తులోనూ ఇలాంటి కార్యక్రమాలకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.

# హాస్టల్ నుంచి వ్యక్తి మిస్సింగ్



అమీర్ పేట,మేజర్ న్యూస్:హాస్టల్ నుంచి ఓ వ్యక్తి మిస్సింగ్ అయిన సంఘటన ఎస్ఆర్ నగర్ పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.ఎస్ఐ సుధీర్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం ఖమ్మం జిల్లాకు చెందిన కొలపనేని రాజేశ్ ఎస్ఆర్ నగర్ పరిధిలోని భారతీ నర్సింగ్ హోం ఎదురుగా ఉన్న దేవాశ్రయ్ హాస్టల్ రూం నెంబరు 107 లో ఉంటున్నాడు. గతేడాది డిసెంబర్ 04న వారణాసికి వెళ్తున్నట్లుగా తన స్నేహితుడికి చెప్పి వెళ్లాడు.తన ఫోనుతో సహా ఇతర సామాగ్రిని హాస్టల్ గదిలోనే వదిలేసి వెళ్లాడు.ఆ తరువాత అతని ఆచూకీ లభించలేదు. దీంతో రాజేశ్ సోదరుడు కొల్లపనేని రఘునందన్ జనవరి 5వ తేదీన ఎస్ఆర్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.మిస్సింగ్ అయిన వ్యక్తి నలుపు టీ-షర్ట్, బూడిద రంగు ప్యాంట్ వేసుకున్నాడన్నారు.అతని ఆచూకీ తెలిసిన వారు ఎస్ఆర్ నగర్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

## ప్రతిభావంతులైన విద్యార్థులకు సువర్ణ అవకాశం కల్పించింది శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ -డి.ఆర్.ఓ. వెంకటాచారి

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకును సాధించిన విద్యార్థికి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్‌ద్వారా రూ.5లక్షల నగదు బహుమతిని అందించడం జరుగుతుందని డి.ఆర్.ఓ. వెంకటాచారి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో హైదరాబాద్ డివిజన్ ఆర్డీవో కె. రామకృష్ణ,పి.డి. అశోక్ చక్రవర్తి, జిల్లా విద్యాశాఖాధికారిణి ఆర్. రోహిణి,శ్రీరామ్ బి.డి. ఈ. నాగవర్ధన్‌లతోకల్సి ప్రత్యేకంగా శ్రీరామ్ ఇన్సూరెన్స్ వారు తలపెట్టిన "చదువుకో తెలంగాణ"గోడ పత్రికను డి.ఆర్.ఓ. లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించి, మరింత శ్రద్ధ కనబరిచేలా ప్రోత్సహించి,అనుకున్న లక్ష్యాలను సాధించిన పిదప నగదు బహుమతులను శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ అందించడం ఎంతో అభినందనీయమన్నారు. రాష్ట్ర స్థాయికి రూ.5లక్షలు,రెండవ స్థానం సాధించిన వారికి రూ.3లక్షలు, ప్రతి జిల్లా టాపర్‌కు రూ.లక్షలు,రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో ప్రతి నియోజకవర్గ టాపర్‌కు రూ.1లక్ష రూపాయల చొప్పున, 612 మండలాల్లో ప్రథమ స్థానం పొందిన ప్రతి విద్యార్థికి రూ.10వేల చొప్పున బహుమానంను అందజేయబడుతుందన్నారు. ప్రతిభావంతులైన విద్యార్థులకు మొత్తం రూ. 2.2.కోట్ల నగదు బహుమతిని అందించేందుకుగాను శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెస్స్ శ్రీకారంచుట్టిందని ఆయన చెప్పారు. ఈ నగదు బహుమతి కేవలం తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి 2026 విద్యా సంవత్సరంలో బోర్డు పరీక్ష రాసే విద్యార్థులకు మాత్రమే వర్తిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ ప్రతినిధులు నాగవర్ధన్, లా ఆఫీసర్ శ్రీధర్, ఈ.డి.ఎం. రజిత తదితరులు పాల్గొన్నారు.




# కేసీఆర్‌ను కలిసిన చిర్రా రవీందర్ యాదవ్



హఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : భారాస అధినేత, తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ శేరిలింగంపల్లి యువ నేతలతో సమావేశమయ్యారు. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత చిర్రా రవీందర్ యాదవ్ కేసీఆర్‌ను తన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా కేసీఆర్, శేరిలింగంపల్లిలో పార్టీ కార్యక్రమాలు, రాజకీయ పరిణామాలపై చర్చించారు.పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చిర్రా రవీందర్ యాదవ్ పరిచయం చేసి, అతను శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలను కేసీఆర్‌కు వివరించారు. కేసీఆర్ కార్యక్రమాలు ప్రశంసించి, యువ నేతలు మరింత కృషి చేయాలని సూచించారు. భవిష్యత్తులో సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా చిర్రా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో శేరిలింగంపల్లిలో గులాబీ జెండా విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రతి డివిజన్‌లో కేసీఆర్ చూపిన పోరాట స్ఫూర్తితో ప్రజల మన్నన పొందుతామని, కేటీఆర్ మార్గదర్శకంలో శేరిలింగంపల్లిని గులాబీ మయం చేస్తామని తెలిపారు.

## హైదరాబాద్ జిల్లా స్థాయి సాంఘిక శాస్త్ర ప్రతిభా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రదానం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః సాంఘిక శాస్త్ర ప్రతిభ పోటీ హైదరాబాద్ జిల్లా స్థాయి పరీక్షలు గత నెల రోజులనుంచి పాఠశాల స్థాయినుంచి మొదలై,మండల,జిల్లా స్థాయి వరకు నిర్వహించారు. అందులో భాగంగా హైదరాబాద్ జిల్లా స్థాయి ప్రతిభా పరీక్షలు సోమవారం జి.బి.హెచ్.ఎస్. సుల్తాన్‌బజార్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైదరాబాద్ జిల్లా విద్యాశాఖాధికారిణి ఆర్. రోహిణి పాల్గొని పురస్కార గ్రహీత విద్యార్థులకు ప్రధాన పురస్కారాలను అందజేశారు. ఇంగ్లీషు మీడియం పురస్కార గ్రహీతలుగా సిహెచ్. కుసాన్, శ్లోక్ జాదవ్, తెలుగు మీడియం పురస్కార గ్రహీతలు ఎస్. వరప్రసాద్, ఎన్. ప్రవీణ్‌కుమార్,ఈ. విష్ణులు ముఖ్య అతిథులచే పురస్కారాలను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి జోన్ డిప్యూటీ ఏడ్యుకేషనల్ ఆఫీసర్ బానోత్ వేంకటేశ్వర్‌ర్లు,డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ జి. విశ్వనాథం గుప్త,సికింద్రాబాద్ జోన్ జె. ప్రసన్న, సోషల్ స్టడీస్ టీచర్స్ ఫోరం కార్యదర్శి హిరణ్య తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ జిల్లా టీఎన్‌జీఓ డైరీ ఆవిష్కరణ





హైదరాబాద్ మేజర్ న్యూ (సిటీ ప్రతినిధి); హైదరాబాద్ జిల్లా టీఎన్‌జీఓ డైరీ--2026 నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలోని ఎండీ ఛాంబర్ లో సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎండీ అశోక్ రెడ్డి, టీఎన్‌జీఓస్ హైదరాబాద్ అధ్యక్షుడు కృష్ణ యాదవ్ తో కలిసి డైరీ, క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో టీఎన్‌జీఓస్ కార్యదర్శి మహమ్మద్ అబ్దుల్ ఖాదర్, హైదరాబాద్ జిల్లా టీఎన్‌జీఓస్ కార్యదర్శి కుర్రాడి శ్రీనివాస్, అసోసియేట్ అధ్యక్షుడు కె.ఆర్. రాజ్‌కుమార్, ఉపాధ్యక్షుడు ఖాలెద్ అహ్మద్, ప్రచార కార్యదర్శి వై.బి. శాస్త్ర, ఈసీ సభ్యుడు శ్రీధర్, జల మండలి యూనిట్ అధ్యక్షుడు ఎం. మహేష్‌కుమార్, సంయుక్త కార్యదర్శి పి. భరత్ లతో పాటు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయంలో బాలికలకు రీ యూజబుల్ శానిటరి ప్యాడ్లను అందజేసిన జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః బాలికల సాధికారతలో భాగంగా ప్రాజెక్టు శక్తి కార్యక్రమంకింద హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి సోమవారం కోఠిలోని వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయంలో చదువుతున్న విద్యార్థినీలకు ప్రత్యేకంగా రీ యూజబుల్ శానిటరి ప్యాడలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నెలసరి సమయంలో బాలికలకు ఇబ్బందులు ఉంటాయని,నాణ్యతలేని,రసాయాలతో తయారైన శానిటరీ ప్యాడ్ల వినియోగంవల్ల తీవ్రమైన ఆరోగ్య సమస్యలు,సర్వైకల్,ఇతర గైనాకాలజీ సమస్యలు ఏర్పడే అవకాశం ఏక్కువగా కలుగుతాయని, విద్యార్థినులు సురక్షితమైన,పరిశుభ్రమైన నెలసరి ఆచరణలను పాటించాలని ఆమె పేర్కొన్నారు. నెలసరి మహిళలకు మాత్రమే ఉన్న సూపర్ పవర్ అని దానిని కళంకంగా భావించకుండా ఆత్మవిశ్వాసంతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు ఏడువేల మంది బాలికలకు రీ యూసబుల్ ప్యాడ్‌లను జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరి క్లబ్ ఈస్ట్ ప్రెసిడెంట్ పి. గోవింద్,రోటరీ డిస్ట్రిక్టు గవర్నర్ డా. ఎస్.వి. రాంప్రసాద్, ప్రాజెక్టు చైర్మన్ సి.వి. సుబ్బారావు, ఎస్.బి.ఐ. ప్రతినిధి చిన్మయి,యూని ఫ్యాడ్స్ ఫౌండేషన ప్రతినిధులు,విశ్వ విద్యాలయం అధ్యాపకులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుపై అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలు హేయమైనవి-సి.ఆర్. స్వరూపారాణి

సిటీ బ్యూరో,మేజర్ న్యూస్ః రౌడీయిజానికి మారుపేరుగా మారిన మాజీ మంత్రి,వైసిపి నేత అంబటి రాంబాబు, పదవినుంచి దిగిపోయినప్పటికి,ఇంకా తాను రాష్ట్ర మంత్రి అనే నిషాలో ఉన్నాడని, అయనకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును విమర్శించే స్థాయి లేదని, రౌడీయిజానికి వత్తాసు పలుకుతున్న అంబటి రాంబాబుమీద క్రిమినల్ కేసులు నమోదుచేసి,



జైలుకు పంపాలని టి.డి.పి. గ్రేటర్ సీనియర్ మహిళా విభాగం నాయకురాలు,ప్రముఖ సంఘ సేవకురాలు సి.ఆర్.స్వరూపారాణి ఏ.పి. ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపట్ల అనుచిత వ్యాఖ్యలు, సభ్య సమాజం తలదించు కునేలా బూతు పదాలతో రెచ్చిపోయిన రౌడీ అంబటి రాంబాబు తక్షణమే బేక్షంతుగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునా యుడికి క్షమాపణలు చెప్పాలన్నారు. ఫ్యాక్షనిస్టుల పార్టీగా పేరుగాంచిన వై.సి.పి. నేతలకు రాష్ట్ర ప్రజలు కనివిని ఏరుగనిరీతిలో ఎన్నికల్లో వాతపెట్టి,చట్ట సభలో ప్రతిపక్ష పార్టీ హోదాకూడ లేకుండా ఓడగొట్టినా, వైసిపి నేతలకు ఇంకా సిగ్గు రాలేదని ఆమె వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. అంబటి రాంబాబు తన నాలుకను అదుపులో ఉంచుకోవాలని, ఏమాత్రం నాలుక ఉందనే ధీమాతో, ఏవరిని పడితే,వారిని బూతు పదాలతో,వారి ప్రతిష్టను దెబ్బతీసేవిధంగా మాట్లాడితే,ప్రజల చేతిలో నీకు తగిన గుణపాఠం తప్పదని స్వరూపారాణి హెచ్చరించారు.

# పాతబస్తీలో మహిళల అక్రమ రవాణాను అడ్డుకోవాలి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : మహిళా సేవ పేరిట ఉమెన్స్ సివిల్ రైట్స్ అనే సంస్థ పాతబస్తీ ప్రాంతంలో జరుపుతున్న మహిళల అక్రమ రవాణాను ప్రభుత్వం అడ్డుకోవాలని తెలంగాణ పౌర హక్కుల ప్రజా సంఘం నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు హైదర్గూడా ఎన్ఎస్ఎస్ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో సోమవారం పౌర హక్కుల ప్రజా సంఘం నేతలు అధ్యక్షుడు బాలకిషన్ రావు, జయ వింధ్యల , ఇక్బాల్ ఖాన్, రియాజుద్దీన్ ,అహమ్మద్ ,తిరుమల్ తదితరులు మాట్లాడారు. బండ్లగూడ, న్యూ మహమ్మద్ నగర్ ప్రాంతాలలో ఉమెన్ సివిల్ రైట్స్ అనే సంస్థను స్థాపించిన నీలోఫర్ బేగం మహిళలను అక్రమంగా డబ్బు కోసం ముంబై పూణే, అరబ్ దేశాలకు తరలిస్తుందని తెలిపారు. ఈమె అక్రమాలకు స్థానిక పోలీసులు సైతం వత్తాసు పలుకుతున్నట్లుగా వెల్లడించారు. ఈమె దందాను వ్యతిరేకిస్తున్న మహమ్మద్ అమీర్ షరీఫ్, అబ్దుల్ వసీం, అఫ్రపున్నిస ,మొహమ్మద్ ఇబ్రహీం లను అక్రమ కేసుల పేరుతో బెదిరింపులకు పాల్పడుతున్నట్లు తెలిపారు. ఈమె కొడుకులు సైతం అక్రమ ఆయుధాలు కలిగి అడ్డొచ్చిన వారిపై దాడులకు పాల్పడుతున్నట్లు సూచించారు. మహిళా సేవ ముసుగులో జరుగుతున్న వుమెన్ ట్రాఫికింగ్ పై సమగ్ర విచారణ జరగాలని వారు డిమాండ్ చేశారు. పాతబస్తీ ప్రక్షాళన కోసం విమెన్ టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి సూచించారు. బాధితులకు రక్షణ కల్పిస్తూ అక్రమ ఆయుధాలు కలిగిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్థానిక పోలీసుల అధికార దుర్వినియోగంపై ఉన్నత స్థాయి విచారణ చేపట్టాలని కోరారు.

# పార్టీలు వేరైనా సుధీర్‌రెడ్డి, దర్పల్లి ఒక తాను బిడ్డలే

- లింగోజిగూడ డివిజన్ అధ్యక్షుడు బిసి బిడ్డ శ్రీనివాసులును రాజకీయంగా ఎదగకుండా చేసింది దర్పల్లి
- బైరామల్‌గూడ ఫ్లై ఓవర్‌కు మాజీ మున్సిపల్ చైర్మన్ దివంగత ఆకుల రమేష్‌గౌడ్ పేరును పెట్టాలి
- తెలంగాణ రాజ్యాధికార పార్టీ రంగారెడ్డి జిల్లా అఫీషియల్ స్పోక్స్ పర్సన్ బొంగు వెంకటేష్‌గౌడ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఎల్బీనగర్ నియోజకవర్గంలోని అవిభాజ్య కర్మన్‌ఘాట్ డివిజన్ నుండి లింగోజిగూడ డివిజన్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలంగాణ రాజ్యాధికార పార్టీ అఫీషియల్ స్పోక్స్ పర్సన్ బొంగు వెంకటేష్‌గౌడ్ అన్నారు. లింగోజిగూడ డివిజన్‌కు జరిగిన ఎన్నికలలో మాజీ కౌన్సిలర్‌గా ఎల్బీనగర్ మున్సిపల్ మాజీ చైర్మన్ దివంగత ఆకుల రమేష్‌గౌడ్ కార్పోరేటర్‌గా ఎన్నిక కావడం జరిగిందని, అయితే ఆయన ప్రమాణ స్వీకారం చేయకుండానే ఆరోగ్యం సహకరించక అకాల మరణం చెందారు. ఆయన మరణంతో డివిజన్ ఖాళీ అయింది,. ఆయన దశదినకర్మ రోజున ఈ డివిజన్‌కు ఉప ఎన్నిక గనుక వస్తే ఇక్కడ ఎవరిని పోటీలో పెట్టవద్దు వారి కుటుంబం నుండి ఒకరికి అవకాశం ఇచ్చి ఏకగ్రీవంగా ఎన్నుకుందాము అని అందులో నేనే మొదటి సంతకం చేస్తాను అని దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి అన్నారని ఆయన తెలిపారు. కానీ మాట మార్చి వక్రబుద్ధితో నాకు వచ్చిన అవకాశాన్ని ఎందుకు వదులుకుంటానని చెప్పి బిఆర్ఎస్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డితో కుమ్మక్కై ఇక్కడ మీరు అభ్యర్థిని పెట్టవద్దు నాకు ఎన్నికలలో సహకరించాలి అని గురు శిష్యులు సుధీర్‌రెడ్డిని దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి వేడుకున్నారని వనస్థలిపురంలోని ఆయన కార్యాలయంలో బొంగు వెంకటేష్‌గౌడ్ ఆరోపించారు. సుధీర్‌రెడ్డి కేటిఆర్‌తో మాట్లాడి లింగోజిగూడ డివిజన్‌కు జరిగే ఉప ఎన్నికలో అభ్యర్థిని పెట్టకుండానే దర్పల్లి రాజశేఖర్‌రెడ్డికి బయట నుండి మద్దతు ఇచ్చి ఆయన గెలుపులో భాగస్వామ్యం అయ్యారన్నారు. సీనియర్ నాయకులు దివంగత ఆకుల రమేష్‌గౌడ్ కుమారుడు ఆకుల అఖిల్‌గౌడ్ బిజెపి అభ్యర్థిగా బరిలో నిలబడితే అది చూసి ఓర్వలేని దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి ఎలాగైనా ఓడగొట్టాలని ఇద్దరు చేతులు కలిపి అఖిల్‌గౌడ్‌ను ఓడించారని ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ పార్టీకి ఏకైక కార్పోరేటర్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ దర్పల్లి రాజశే ఖర్‌రెడ్డి 2023 న జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బిసి బిడ్డ మధు యాష్కిగౌడ్‌ను కూడా దగ్గరుండి దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి ఓడ గొట్టాడని తెలంగాణ రాజ్యాధికార పార్టీ పూర్తిగా విశ్వసిస్తుందని వెంకటేష్‌గౌడ్ తెలిపారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో బిసి నాయకత్వం బలపడకూడదనే దురుద్దేశ్యంతోనే బైరామల్ గూడ ఫ్లై ఓవర్‌కు ఆకుల రమేష్‌గౌడ్ పేరు పెట్టలేదని బొంగు వెంకటేష్‌గౌడ్ తీవ్ర ఆరోపణలు చేశారు.

# అనుమతులు లేని షటర్లు, నాలాను ఆనుకొని నిర్మాణం, పట్టించుకోని టౌన్ ప్లానింగ్ అధికారులు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ నియోజకవర్గం లోని సీతాఫలమండి, బౌద్ధనగర్ డివిజన్ పరిధులలో ఇష్టానుసారంగా అక్రమ నిర్మాణాలు నామాలగుండు మెయిన్ రోడ్డు ను ఆనుకొని అనుమతులు లేని షటర్లు నిర్మిస్తున్నారు అని టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేసినా ఎటువంటి ఫలితం లేకుండా పోయింది. బౌద్ధనగర్, ఎల్. నారాయణ్ నగర్ లో నాలాను ఆనుకొని నిర్మాణం కొనసాగిస్తున్నారని సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు చెప్పడం గమనార్హం. అధికారులే లోపాధికా రులు గా మారితే అక్రమ నిర్మాణాలకు కొదవులేకుండా పోతుంది అని నాలా నిర్మాణంపై టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకోకపోతే నాలా పక్కనే నిర్మాణంపై హైడ్రాకు ఫిర్యాదు చేస్తామని స్థానికులు తెలిపారు.




# వనస్థలిపురం ఫేస్ –2లో కబ్జాకు గురైన రోడ్డు

**స్థానికులతో పాటు హుడా ఫిర్యాదు చేసినా పట్టించుకోని జిహెచ్ఎంసి అధికారులు**

**ఈ విషయంపై ఉన్నతాధికారులు పట్టించుకోవాలన్న సీనియర్ సిటిజన్ సింగిరెడ్డి సుధాకర్‌రెడ్డి**






వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం ఫేస్ –2లో రోడ్డు కబ్జాకు గురైందని, దీంతో కాలనీ వాసులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతుండడంతో జిహెచ్ఎంసి అధికారులకు ఫిర్యాదు చేశామని వనస్థలి వాసి, సీనియర్ సిటిజన్ సింగిరెడ్డి సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఈ విషయమై 2001 నుండి పలు మార్లు జిహెచ్ఎంసి అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడంతో ఆ తరువాత ఈ విషయాన్ని హుడా అధికారుల దృష్టికి తీసుకువెళ్లడంతో హుడా వారు కూడా జిహెచ్ఎంసికి ఫిర్యాదు చేశారని అయినా కూడా జిహెచ్ఎంసి అధికారులు పట్టించుకోకపోవడం పట్ల కాలనీ వాసులు విచారం వ్యక్తం చేశారు. రోడ్డు కబ్జా మూలంగా కాలనీ వాసులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని అందుకోసం మరోసారి తాజాగా జిహెచ్ఎంసి ఎల్బీనగర్ సర్కిల్ అధికారులకు ఫిర్యాదు చేశామని సింగిరెడ్డి సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఇప్పటికైనా జిహెచ్ఎంసి ఉన్నతాధికారులు ఈ విషయంలో జోక్యం చేసుకొని సమస్యను పరిష్కరించాలని ఆయన కోరారు.


# మహిళలకు ఆటలు ఉపశమనము అందిస్తాయి

**బిజెపి మాజీ కార్పొరేటర్ స్వరూప రవిప్రసాద్ గౌడ్**



సీతాఫలమండి, మేజర్ న్యూస్: ప్రధానమంత్రి ఖేలో భారత్ ఆటల పోటీలలో భాగంగా బౌద్ధనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ స్వరూప గౌడ్ ఆధ్వర్యంలో పార్సిగుట్ట అంబర్ నగర్ ప్రాంతాలలో మహిళల కొరకు మ్యూజికల్ చైర్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని స్వరూప గౌడ్ మాట్లాడుతూ మహిళలకు ఆటలు ఉపశమనం ఇస్తాయని ఆరు గ్రూపులుగా ఆటలు ప్రారంభించి ఒక్క గ్రూపులో 30 మంది సభ్యులు చేర్చుకొని గ్రూపుల వారీగా ఆటలను ప్రారంభించడం జరిగింది. అతిథిగా పాల్గొన్న మహిళా మోర్చా సికింద్రాబాద్ కన్వీనర్ కళావతి అన్నారు. అనంతరం గెలుపు పొందిన వారికి మాజీ కార్పొరేటర్ స్వరూప గౌడ్, కళావతి, ప్రథమ ద్వితీయ బహుమతులను మేమంటోలను అందజేసి వారికి క్రీడల్లో ఉత్తీర్ణ పత్రాలను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ద్వారా అందజేయడం జరుగుతుందని మరో అతిథి మహిళా మోర్చా జిల్లా అధికార ప్రతినిధి లక్ష్మీ పద్మజ తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ బిజెపి అధ్యక్షులు ఓం ప్రకాష్ ముదిరాజ్, సరిత, అమరావతి, నాగమణి సుశీల, రమ, స్వామి, శరణ్య, సాయి సుధ, పల్లవి, శ్యామల, భవాని, చంద్రకళ, వాణి, సురేష్, సతీష్ నేత, రాజు గౌడ్, రూప్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెర సంఘం నేత మల్లయ్య మనుమడి దశదినకర్మలో పాల్గొన్న ఎమ్మెల్యే పద్మారావు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: ఇటీవల మరణించిన మణికేశ్వరి నగర్‌కు చెందిన వేముల పండు (వడ్డెర సంఘం నేత వేముల మల్లయ్య మనుమడు) దశదినకర్మలో సికింద్రాబాద్ శాసన సభ్యులు, మాజీడిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ సోమవారం పాల్గొని నివాళులర్పించారు. అదే విధంగా ఇటీవల మరణించిన లాలాపేట ప్రాంతానికి చెందిన వంజరి ముత్తయ్య కుటుంబ సభ్యులను పద్మారావు గౌడ్ పరామర్శించారు. స్థానిక నేతలు పాల్గొన్నారు.

# గీతంలో ఘనంగా త్యాగరాజ ఆరాధన



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్‌లో లలిత, ప్రదర్శన కళల విభాగం ఆధ్వర్యంలో సోమవారం త్యాగరాజ ఆరాధన--2026ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కర్ణాటక సంగీత త్రిమూర్తుల్లో ఒకరైన త్యాగరాజ స్వామికి సంగీత నివాళులు అర్పించారు. అధ్యాపకులు, కర్ణాటక సంగీతాన్ని ఓపెన్ ఎలక్టివ్, మైనర్ ప్రోగ్రామ్‌గా ఎంపిక చేసుకున్న విద్యార్థులు త్యాగరాజ కీర్తనలను హృద్యంగా ఆలపించారు. వయోలిన్‌పై మహావాది వాసు, మృదంగంపై ఎం. చంద్రకాంత్ వాద్య సహకారం అందించారు.కార్యక్రమం 'ఎందరో మహానుభావులు...' కీర్తనతో ప్రారంభమై ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించింది. 'నమో నమో రాఘవ', 'మనవ్యాలకించర', 'బాల కనక మయా', 'ఆడమోదిగలడే', 'హరిదాసులు వెడలె ముచ్చటకని' వంటి కీర్తనలతో ప్రేక్షకులను మైమరిపించారు. విద్యార్థులు ప్రదర్శించిన 'రామా కోదండ రామా... కళ్యాణ రామా...', 'గంధము పూయరుగా...' కీర్తనలు విశేష ఆదరణ పొందాయి.ఈ ఆరాధన ద్వారా త్యాగరాజ స్వామి ఆధ్యాత్మిక లోతు, సంగీత వారసత్వం అద్భుతంగా ఆవిష్కృతమైంది. భారతీయ శాస్త్రీయ కళల పరిరక్షణ పట్ల గీతం సంస్థ నిబద్ధతను ఈ కార్యక్రమం చాటింది. లలిత, ప్రదర్శన కళల విభాగం సమన్వయకర్త డాక్టర్ వై. లలితా సింధూరి పర్యవేక్షణలో అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఆనందు మురళి, దర్భా మృదురవళి కార్యక్రమాన్ని సమన్వయం చేశారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులందరు సత్వరమే స్పందించాలి

### –జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: జిల్లాలోని వివిధ ప్రాంతాల ప్రజలు ప్రజావాణిలో అందజేసిన అర్జీలపై జిల్లా అధికారులు సత్వరమే స్పందించి సమస్యలను పరిష్కరించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని,నేరుగా ప్రజలనుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందజేసిన దరఖాస్తులను పరిశీలించి,త్వరితగతిన పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలనుంచి మొత్తం 414 అర్జీలను స్వీరికరించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ. వెంకటాచారి,ఆర్డీవోలు కె. రామకృష్ణ, పి. సాయిరాం,గృహ నిర్మాణ పి.డి. ఆశోక్ చక్రవర్తి,సి.పి.ఓ. డా. సురేందర్,లా ఆఫీసర్ శ్రీధర్,డి.ఎం.హెచ్.ఓ. డా. వెంకటి,దివ్యాంగ శాఖ సహాయ సంచాలకులు రాజేందర్, స్పెషల్ ఏగ్జిక్యూటీవ్ మేజిస్ట్రేట్ జ్యోతి, డి.ఈ.ఓ. ఆర్.రోహిణి,జిల్లా సంక్షేమ అధికారులు కోటాజీ,ఇలియాస్ అహ్మద్,ప్రవీణ్‌కుమార్,జిల్లా పరిశ్రమల శాఖ జి.ఎం. పవన్‌కుమార్,డి.సి.ఓ. ప్రసన్న,కలెక్టరేట్ ఏ.ఓ. విజయలక్ష్మితోపాటు వివిధ శాఖల అధికారులు,అర్జీదారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పీజేఆర్ కాంస్య విగ్రహానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే గాంధీ





చందానగర్,మేజర్ న్యూస్ : రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, దివంగత పి.జనార్దన్ రెడ్డి (పీజేఆర్) 8 అడుగుల కాంస్య విగ్రహం ఏర్పాటుకు సోమవారం భూమి పూజ చేశారు.చందానగర్ డివిజన్ పరిధిలోని పీజేఆర్ స్టేడియం వద్ద కాంస్య విగ్రహం ఏర్పాటు చేయనున్న సందర్భంగా సోమవారం నిర్వహించిన భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే గాంధీ ముఖ్య అతిథిగా హాజరై భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత పీజేఆర్ విగ్రహం ఏర్పాటు చేయడం ఆయనకు ఇచ్చే గొప్ప నివాళి అని తెలిపారు. పీజేఆర్ పేదల కోసం అంకితభావంతో పనిచేసిన గొప్ప ప్రజానాయకుడు కొనియాడారు. కాంస్య విగ్రహాన్ని త్వరితగతిన పూర్తి చేసి త్వరలో ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు రఘుపతి రెడ్డి, రవీందర్ రావు, లక్ష్మీనారాయణ గౌడ్, మోహన్ గౌడ్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, రఘునందన్ రెడ్డి,మిరియాల రాఘవ రావు, అక్తర్, శేఖర్ రెడ్డి, మిరియాల ప్రీతం, నరేందర్ బల్లా, రాజయ్య, కార్యకర్తలు, అభిమానులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## అలీ తలాబ్ చెరువు సుందరీకరణ పనులకు శంకుస్థాపన

### గుర్రపు డెక్క తొలగింపుతో దోమల బెడదకు చెక్: పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని అలీ తలాబ్ చెరువు సుందరికరణ పనుల్లో భాగంగా చేపడుతున్న గుర్రపు డెక్క తొలగింపు పనులకు ఆల్విన్ కాలనీ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఈ. చాముండేశ్వరి, కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు, జిహెచ్ఎంసి అధికారులు తో కలిసి పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ అలీ తలాబ్ చెరువు సుందరికరణ, సంరక్షణ, అభివృద్ధి పనులు తుది దశకు చేరుకున్నాయని తెలిపారు. చెరువులో పేరుకుపోయిన గుర్రపు డెక్కను పూర్తిగా తొలగించి మళ్లీ ఏర్పడకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని, దీనివల్ల దోమల బెడద గణనీయంగా తగ్గుతుందని అన్నారు. గుర్రపు డెక్క తొలగింపు పనులను వేగవంతం చేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. చెరువు సుందరికరణలో భాగంగా చెరువు కట్ట బలోపేతం, పునరుద్ధరణ, అలుగు మరమ్మత్తులు, చెరువులోకి మురుగు నీరు చేరకుండా చుట్టూ ప్రత్యేకంగా మురుగు నీటి కాల్వ నిర్మాణం, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు వంటి అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. అలాగే చెరువు చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి కబ్జాలకు అవకాశం లేకుండా పూర్తి స్థాయిలో సంరక్షిస్తామని స్పష్టం చేశారు. చెరువు సుందరికరణ పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడవద్దని అధికారులకు సూచించారు. ప్రణాళికాబద్ధంగా పనులు పూర్తి చేసి ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించడమే లక్ష్యమని తెలిపారు. చెరువును సుందరవనంగా తీర్చిదిద్ది, తామర పువ్వుల పెంపకంతో కలుషితం కాకుండా అభివృద్ధి చేస్తామని చెప్పారు.

చెరువు అపరిశుభ్రత కారణంగా దోమల బెడదతో స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిగణలోకి తీసుకుని ఈ పనులు ప్రారంభించామని, నియోజకవర్గంలోని అన్ని చెరువులను ఇదే తరహాలో సుందరీకరించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని పీఏసీ చైర్మన్ గాంధీ హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు ఈఈ గోవర్ధన్, డిఈ మౌనిక, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహాదేవ్, నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, కాలనీ వాసులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హైడ్రా కాపాడిన 4 పార్కుల్లో మౌలిక వసతులు కల్పించాలి : ఆకుల సతీష్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని బృందావన్ కాలనీ పార్క్, కేజీఎం కాలనీ పార్కులు, విఎన్ఆర్ కాలనీ పార్కులు ఆక్రమణలకు గురవుతున్న నేపథ్యంలో, కాలనీ వాసులతో కలిసి పూర్తి ఆధారాలతో హైడ్రాకు ఫిర్యాదు చేయగా, హైడ్రా అధికారులు ఆక్రమణలను తొలగించి పార్కులకు ఫెన్సింగ్ ఏర్పాటు చేసి రక్షణ కల్పించారని ఆకుల సతీష్ తెలిపారు. అయితే, ప్రస్తుత నిజాంపేట్ డిప్యూటీ కమిషనర్ షబీర్ అలీకి నాలుగు పార్కుల్లో కనీస మౌలిక వసతులు కల్పించాలని పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ, ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని, కబ్జాదారులకు మరోసారి ఆక్రమణలకు అవకాశం కల్పిస్తున్నట్టుగా పరిస్థితి ఉందని ఆరోపించారు. ఈ నేపథ్యంలో కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ దృష్టికి సమస్యను తీసుకెళ్లగా, తక్షణమే పూర్తి స్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.

ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ వివరాలు వెల్లడించారు.

లికేజీఎం కాలనీ పార్కులులి బాచుపల్లి కేజీఎం కాలనీ లేఔట్‌లో 2,000 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న రెండు పార్క్ స్థలాలు 2022లో ఆక్రమణలకు గురైనప్పటికీ అప్పట్లో ఫిర్యాదులకు ఫలితం లేకపోయిందన్నారు. 2025లో హైడ్రాకు ఫిర్యాదు చేయడంతో ఆక్రమణలు తొలగించి ఫెన్సింగ్ వేసినా, ఇప్పటివరకు మౌలిక సదుపాయాలు కల్పించలేదని పేర్కొన్నారు.

బృందావన్ కాలనీ పార్క్‌లి సర్వే నెంబర్ 93లో 20 గుంటల ప్రభుత్వ భూమిని పార్కుగా అభివృద్ధి చేయాలని 2020లో ఉత్తర్వులు ఉన్నప్పటికీ పనులు చేపట్టకపోవడంతో 2025లో ఆక్రమణలకు గురైందన్నారు. అనంతరం హైడ్రా ఆక్రమణలు తొలగించినా, మౌలిక వసతులపై డిప్యూటీ కమిషనర్ స్పందించడంలేదని విమర్శించారు.విఎన్ఆర్ పార్క్ ప్రగతి నగర్ గ్రామపంచాయతీ నిధులు కాకుండా రూ.2 కోట్లతో పార్క్, నర్సరీగా అభివృద్ధి చేసిన ఈ పార్క్ 2023లో కబ్జాకు గురై, హైడ్రా చర్యలతో ఆక్రమణలు తొలగించినా, తదుపరి అభివృద్ధిపై అధికారులు చర్యలు తీసుకోవడం లేదన్నారు. పార్కుల అభివృద్ధి కోసం నిధులు కేటాయించడం, జేసీబీలతో చదును చేయించి మొక్కలు నాటడం, బెంచీలు ఏర్పాటు చేయడం, కనీస మౌలిక సదుపాయాలు కల్పించి నిర్వహణ చేపట్టాలని కోరుతూ ప్రజావాణి సందర్భంగా కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ సందీప్ కుమార్ జాకు వినతిపత్రం అందజేశారు. స్పందించిన జోనల్ కమిషనర్, పార్కు స్థలాలను తక్షణమే పరిశీలించి మౌలిక వసతులు, అభివృద్ధి పనులు ప్రారంభించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జయశంకర్ గౌడ్, అమలేశ్వరి, ఈశ్వర్ రెడ్డి, పిబి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ ఔట్‌లెట్ సమస్యకు శాశ్వత పరిష్కారం : ఎమ్మెల్యే గాంధీ



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : ప్రజా అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల, నల్లగండ్ల హుడా కాలనీ, నవోదయ కాలనీ, సైబర్ కమ్యూన్ కాలనీల్లో రూ.9.50 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న అంతర్గత డ్రైనేజీ పైప్‌లైన్, ఎస్ టి పికి కలిపే ఇన్‌లెట్ పైప్‌లైన్ పనులకు సోమవారం ఎమ్మెల్యే గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి,జలమండలి అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఉన్న డ్రైనేజీ ఔట్‌లెట్ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా ఈ పనులు ప్రారంభం కావడం సంతోషకరమన్నారు. నల్లగండ్ల హుడా కాలనీలో రూ.28 కోట్ల వ్యయంతో 10 మీణ సామర్థ్యంతో నిర్మించిన ఎస్టీపీ అన్ని కాలనీల డ్రైనేజీ నీరు చేరుతుందని తెలిపారు.పనులు త్వరితగతిన, నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజా అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పన, చెరువుల కాలుష్య నివారణ, సుందరికరణ ద్వారా ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడమే లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో జలమండలి సిజిఎం పద్మజ, జీఎం వాస సత్యనారాయణ,డిజిఎం భార్గవి, జీఎం కృష్ణ, డిజిఎం నరేందర్, మేనేజర్ అభిషేక్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన బాలుడు తల్లిదండ్రుల చెంతకు చేర్చిన మియాపూర్ పోలీసులు

మియాపూర్,మేజర్ న్యూస్ : తప్పిపోయిన బాలుడిని క్షేమంగా తల్లిదండ్రుల చెంతకు చేర్చారు మియాపూర్ పోలీసులు. మియాపూర్ ఇన్ స్పెక్టర్ శివప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. మియాపూర్ న్యూ కాలనీకి చెందిన రాజేష్ కొడుకు సిద్ధార్థ్ (5) ఈరోజు ఉదయం ఇంటి బయట ఆడుకుంటూ ఒక కిలోమీటర్ దూరం వెళ్లి తప్పిపోయాడు. పెట్రోలింగ్ నిర్వహిస్తున్న మియాపూర్ పోలీసులు బాలుడిని గుర్తించి రెండు గంటల పాటు శ్రమించి తిరిగి వారి తల్లిదండ్రులకు అప్పగించారు. ఎంత వెతికినా ప్రయోజనం లేకపోవడంతో బాలుడి ఆచూకీ కోసం పోలీసులకు ఫిర్యాదు చేద్దామనుకున్న నేపథ్యంలో పోలీసులు ముందస్తుగా తమ బాబును గుర్తించి వారికి క్షేమంగా అప్పగించడంపై తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.



# ప్రజావాణిలో వెస్టర్న్ హిల్స్ అడ్డగుట్ట కాలనీ సమస్యలపై వినతి

## డిప్యూటీ కమిషనర్ చాముండేశ్వరికి నివాసితుల సంఘం వినతి పత్రం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఆల్విన్ కాలనీ సర్కిల్ ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వెస్టర్న్ హిల్స్ అడ్డగుట్ట సొసైటీ కాలనీ పరిధిలో నెలకొన్న పలు ప్రజా సమస్యలను డిప్యూటీ కమిషనర్ ఈ. చాముండేశ్వరి దృష్టికి తీసుకువచ్చారు. వెస్టర్న్ హిల్స్ అడ్డగుట్ట అసోసియేషన్ అధ్యక్షుడు సుబ్బారావు వల్లభనేని ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. కాలనీలో మౌలిక వసతుల కొరత కారణంగా నివాసితులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ సందర్భంగా వివరించారు. ముఖ్యంగా రోడ్ల అభివృద్ధి పనులు నిర్లక్ష్యానికి గురవడంతో గుంతలు ఏర్పడి వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని పేర్కొన్నారు. అలాగే ట్రాఫిక్ నియంత్రణ చర్యలు లేకపోవడంతో రద్దీ సమయాల్లో రాకపోకలకు తీవ్ర అవరోధాలు ఏర్పడుతున్నాయని తెలిపారు. అదేవిధంగా పలు ప్రాంతాల్లో వీధిదీపాలు పనిచేయకపోవడంతో రాత్రి వేళల్లో భద్రతా సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని వినతి పత్రంలో పేర్కొన్నారు. కాలనీలోని పార్క్‌లలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయడంతో పాటు హార్టికల్చర్ అభివృద్ధి చేపట్టాలని, సీనియర్ సిటిజన్ల సౌకర్యార్థం బెంచీలు ఏర్పాటు చేయాలని కోరారు.కాలనీ వాసుల జీవన ప్రమాణాలు మెరుగుపడాలంటే సంబంధిత శాఖల సమన్వయంతో తక్షణమే చర్యలు చేపట్టాలని అసోసియేషన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. సమస్యలను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని డిప్యూటీ కమిషనర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# సాహెబ్‌నగర్‌లోని నక్క భాగమ్మ యాదవ్ –నక్క బాలమ్మ యాదవ్ నక్క వెంకటస్వామి యాదవ్ ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సాంఘిక శాస్త్ర ప్రతిభా పాటవ పరీక్ష

## విజేతలకు నగదు బహుమతులు – ప్రోత్సాహక సర్టిఫికెట్లు ప్రదానం

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃనక్క వెంకటమ్మ యాదవ్ – నక్క యాదగిరి స్వామి యాదవ్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ ఫౌండేషన్, తెలంగాణ రాష్ట్ర సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం సంయుక్త ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా లోని అన్ని ప్రభుత్వ పాఠశాలల 10 వ తరగతి చదువుతున్న విధ్యార్థులకు సాంఘిక శాస్త్రం నందు ప్రతిభా పాఠవ పరీక్ష ను సోమవారం సాహెబ్‌నగర్ లోని నక్క భాగమ్మ యాదవ్, నక్క బాలమ్మ యాదవ్, నక్క వెంకటస్వామి యాదవ్ జడ్‌పిహెచ్‌ఎస్ సాహెబ్‌నగర్ నందు నిర్వహించారు. ఈ ప్రతిభా పాఠవ పరీక్షల్లో విజేతలు తెలుగు మీడియం నుండి ఎస్. అంజలి జడ్‌పిహెచ్‌ఎస్ కర్మన్‌ఘాట్ (85 మార్కులు ) ప్రథమ 2 వేల రూపాయల నగదు, పి. హర్షవర్ధన్ జడ్‌పిహెచ్‌ఎస్ శంషాబాద్( 73 మార్కులు ) ద్వితీయ 15 వందల రూపాయులు, కె. మహాలక్ష్మి జడ్‌పిహెచ్‌ఎస్ మాదాపూర్ 71 మార్కులు తృతీయ వేయి రూపాయల నగదు, సుహాన జడ్‌పిహెచ్‌ఎస్ షాద్‌నగర్ 66 మార్కులు కన్సోలేషన్ 5 వందల రూపాయాలు గెలుచుకున్నారు. ఇంగ్లీష్ మీడియం నుండి యం. నవ్య శ్రీ జడ్‌పిహెచ్‌ఎస్ మైలార్‌దేవులపల్లి 90 మార్కులు ప్రథమ బహుమతి 2 వేల రూపాయల నగదు, బి. విఘ్నేష్ జడ్‌పిహెచ్‌ఎస్ కుంట్లూర్ 88 మార్కులు ద్వితీయ 15 వందల రూపాయల నగదు, జి. అలంకృత టి.జి.యం.సి బొంగ్లూర్ 84 మార్కులు తృతీయ వేయి రూపాయల నగదు, వి. మురారి జడ్‌పిహెచ్‌ఎస్ శేరిలింగంపల్లి 83 మార్కులు కన్సోలేషన్ 5 వందల రూపాయల నగదు బహుమతులు గెలుచుకున్నారు. ఉర్దూ మీడియం




నుండి సైమానిఖత్ 42 మార్కులు జడ్‌పిహెచ్‌ఎస్ ఎన్టీఆర్‌నగర్ ప్రథమ బహుమతి పొందారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సంఘ సేవకులు నక్క శ్రీనివాస్ యాదవ్, ఎ.యం.ఓ జయచంద్రారెడ్డి, రాష్ట్ర ఫోరం ప్రధాన కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు, జిల్లా ఫోరం అధ్యక్షులు మహిపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎ. జంగయ్య, గౌరవాధ్యక్షులు విజయ్‌కుమార్, కోశాధికారి పరమేష్, రమాదేవి, జిల్లా సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వనస్థలిపురం డివిజన్‌లో 95 శాతం అభివృద్ధి పనులు పూర్తి చేశా

## కాలనీల అభివృద్దే ఏకైక లక్ష్యం ః కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం డివిజన్ పరిధిలోని ఎఫ్.సి.ఐ కాలనీలో సీనియర్ సిటిజన్ పార్క్ అభివృద్ధికి కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి సోమవారం శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ వనస్థలిపురం డివిజన్ లోని 43 కాలనీల్లో సుమారు 95 శాతం అభివృద్ధి పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులు కూడా త్వరలోనే పూర్తి చేసి అభివృద్ధి చెందిన డివిజన్‌గా వనస్థలిని తీర్చి దిద్దుతానన్నారు. ముఖ్యంగా సీనియర్ సిటిజన్స్‌కు అవసరమైన సౌకర్యాలు, పార్కులు, రోడ్లు, డ్రైనేజీ, త్రాగునీటి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. డివిజన్ అభివృద్ధికి ఎల్లప్పుడు సహకరిస్తున్న కాంగ్రెస్‌పార్టీ ఎల్బీనగర్ ఇన్‌చార్జ్, టి పిసిసి క్యాంపెయిన్ కమిటి ఛైర్మన్ మధు యాష్కి గౌడ్ కు ఈ సందర్భంగా కార్పోరేటర్ రాగుల కృతజ్ఞతలు తెలిపారు. వారి మద్దతునే వనస్థలిపురం డివిజన్‌లో విస్తృతమైన అభివృద్ధి సాధ్యమయిందని తెలిపారు. కార్యక్రమంలో హైదరాబాద్ మార్కెట్ కమిటి డైరెక్టర్ పాశం అశోక్‌గౌడ్, ఎఫ్‌సిఐ కాలనీ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రమణాద్, ఎఫ్.సి. కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆది నర్సింహ్మారావు, ఉపాధ్యక్షులు రాజు యాదవ్, సీనియర్ సిటిజన్స్ మాజీ అధ్యక్షులు ప్రతాప్‌రెడ్డి, అభ్యుదయ నగర్ కాలనీ అధ్యక్షులు గంగిరెడ్డి, కాలనీ వాసులు నారాయణరెడ్డి, పట్టాభి రామయ్య, శివారెడ్డి, ప్రకాష్‌గుప్తా, రంగయ్యచౌదరి, ఐలయ్య, గణపతిశర్మ, సత్యనారాయణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనివాస కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, బౌరంపేట్ డివిజన్ పరిధిలోని ఎస్.ఆర్.కే కాలనీలో కాలనీవాసుల ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన శ్రీశ్రీశ్రీ శ్రీనివాస కల్యాణ మహోత్సవ కార్యక్రమానికి దమ్మనగారి నవీన్ రెడ్డి ఆహ్వానం మేరకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, నియోజకవర్గ ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆరోగ్యం, సమృద్ధి కలగాలని ప్రార్థించారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో ఐక్యతను పెంపొందించడంతో పాటు శాంతి, సామరస్య వాతావరణాన్ని నెలకొల్పుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నేత కొలన్ కృష్ణ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి, కొలన్ బల్ రెడ్డి, సిద్ధనోల సంజీవరెడ్డి, పోచంపల్లి రమేష్ బాబు, మైసిగారి శ్రీనివాస్, వారుగాని వాసు, అది రెడ్డి, ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే కాలనీవాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో విజయవంతం చేశారు.

# హైదరాబాద్‌లో కార్రో్ఫ స్టూడియో గ్రాండ్ ఓపెనింగ్



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : హైదరాబాద్ నగరంలోని నల్లగండ్ల ప్రాంతంలో కార్ల కోసం స్థానికీకరించిన ప్రీమియం యాక్సెసరీ షాపుతో కూడిన హై ఎండ్ స్పెషలైజ్డ్ స్టూడియో కార్రో్ఫ స్టూడియో శనివారం ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా నిర్వహించిన గ్రాండ్ ఓపెనింగ్ కార్యక్రమానికి కార్ ప్రేమికులు, ఆటోమొబైల్ రంగ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. నల్లగండ్ల తెల్లాపూర్ ప్రైమ్ హాట్‌స్పాట్‌లో ఏర్పాటు చేసిన ఈ స్టూడియోలో కార్ యాక్సెసరీలు, డెకర్, లైటింగ్ మోడిఫికేషన్స్‌లో ప్రత్యేకతను ప్రదర్శిస్తున్నారు. అన్ని రకాల కార్లకు అవసరమైన ఇంటీరియర్, ఎక్స్‌టీరియర్ అప్‌గ్రేడ్స్‌ను ఒకే చోట అందించే వన్‌స్టాప్ షాప్‌గా కార్రో్ఫ స్టూడియో నిలుస్తుందని నిర్వాహకులు తెలిపారు. ఈ షోరూమ్‌లో గ్రాఫిన్ పెయింటింగ్, పీపీఎఫ్ పాలిషింగ్ వంటి అధునాతన సేవలతో పాటు ప్రత్యేక సీట్ కవర్ డిజైన్‌లు, హై క్వాలిటీ ఆడియో ఇన్‌స్టాలేషన్‌లు అందుబాటులో ఉన్నాయి. ఇవి కారుకు అదనపు రక్షణతో పాటు ఆకర్షణీయమైన గ్లాస్, షీన్‌ను అందిస్తాయని నిర్వాహకులు వివరించారు. జీవనశైలి సేకరణలు మరియు ప్రపంచ స్థాయి సేవలతో జంట నగరాల్లో ప్రత్యేక పట్టణ రిటైల్ స్టోర్‌గా కార్రో్ఫ స్టూడియో గుర్తింపు పొందాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అతిథులు రోహిత్ ధూత్, సంస్థ యజమాని గౌరవ్ హెడా మాట్లాడుతూ, కార్ల యాజమాన్యం పెరుగుతున్న నేపథ్యంలో కస్టమైజేషన్‌కు డిమాండ్ గణనీయంగా పెరిగిందన్నారు. ప్రీమియం డ్యాష్‌బోర్డ్ ఉపకరణాలు, సీట్ కవర్లు సహా అన్ని అవసరాలను సరసమైన ధరకు అందించడమే లక్ష్యమని చెప్పారు. ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని కస్టమర్లకు ప్రత్యేక డిస్కౌంట్ ఆఫర్‌లు కూడా అందిస్తున్నట్లు వెల్లడించారు.

# బిఆర్ఎస్ పరిశీలన ఫలితమే నేటి శంకుస్థాపన

## ఎమ్మెల్యే, కార్పొరేటర్లపై బిఆర్ఎస్ నేతల ఘాటు విమర్శలు




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్‌లో ఈ రోజు ఎమ్మెల్యే, కార్పొరేటర్ నిర్వహించిన శంకుస్థాపన కార్యక్రమంపై బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అనిల్ రెడ్డి, ఎర్రబెల్లి సతీష్ రావు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. నేటి శంకుస్థాపన పూర్తిగా బిఆర్ఎస్ పార్టీ చేసిన పరిశీలన ఫలితమేనని వారు స్పష్టం చేశారు. కాలనీ వాసులు తమ సమస్యలను బిఆర్ఎస్ నాయకుల దృష్టికి తీసుకురావడంతో పార్టీ తరఫున అక్కడికి వెళ్లి సమగ్ర పరిశీలన చేపట్టామని తెలిపారు. ఆ పరిశీలన అనంతరమే ఇందిరాగాంధీ విగ్రహం వద్ద అభివృద్ధి పనులకు శాంక్షన్ మంజూరు చేయించడంలో బిఆర్ఎస్ కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. తమ పార్టీ పరిశీలనను గమనించిన తర్వాతే ఎమ్మెల్యే, కార్పొరేటర్లు భయపడి పనులకు కదలిక తీసుకువచ్చారని విమర్శించారు.
శాంక్షన్ అదే రోజునే మంజూరైందని చెబుతూ ఎమ్మెల్యే, కార్పొరేటర్లు అబద్ధాలు మాట్లాడుతున్నారని ఆరోపించారు. అదే రోజు శాంక్షన్ మంజూరైతే ఇతర ప్రాంతాల్లో అనేక చోట్ల శంకుస్థాపనలు నిర్వహించారని, మరి ఇందిరాగాంధీ విగ్రహం వద్ద పనులకు అప్పుడే శంకుస్థాపన ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. అబద్ధాలు చెప్పినా ప్రజలకు నమ్మేలా ఉండాలని హితవు పలికారు. తాము చేసిన పనులు, పాలకులు చేస్తున్న నిర్లక్ష్యం ప్రజల కళ్లముందే స్పష్టంగా ఉందని బిఆర్ఎస్ నేతలు తెలిపారు. ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న పార్టీ బిఆర్ఎస్ మాత్రమేనని స్పష్టం చేశారు. వచ్చే జిహెచ్ఎంసి ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పండుగ రోజే టెండర్ల ప్రహసనం.. మైనారిటీల పట్ల అధికారులు నిర్లక్ష్యం : మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి





చందానగర్,మేజర్ న్యూస్ : ముస్లిం మైనార్టీ సోదరులు అత్యంత పవిత్రంగా జరుపుకునే షబ్ ఎ బరాత్ పర్వదినం నేడు జరగనుంది. కాగా విడ్డూరంగా శ్మశాన వాటికల శుభ్రత కోసం పిలిచిన టెండర్ల గడువు కూడా నేడు మధ్యాహ్నం వరకు విధించడం అధికారులు,ప్రజాప్రతినిధుల బాధ్యతారాహిత్యానికి నిదర్శనంగా నిలుస్తోందని మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి అన్నారు.నేడు మధ్యాహ్నం 2 గంటలకు టెండర్లు ఖరారు చేసి, ఇంకెప్పుడు పనులు ప్రారంభిస్తారని మైనార్టీలు ప్రశ్నిస్తున్నారు. పండగ అయిపోయాక శ్మశానాలు శుభ్రం చేస్తారా? అని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే, అధికారుల నిర్లక్ష్య వైఖరికి ఇది పరాకాష్ట అని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

గౌరవం నిధులకేనా.. మైనార్టీలకు లేదా?

నిధులు లేనప్పుడు కోట్లాది రూపాయలతో శిలాఫలకాలు వేస్తూ హడావుడి చేసే ప్రజాప్రతినిధులు, ఉన్న నిధులను మైనార్టీల శ్రేయస్సు కోసం సకాలంలో ఖర్చు చేయడానికి ఎందుకు వెనుకాడుతున్నారు? వారం రోజుల క్రితమే పూర్తి చేయాల్సిన టెండర్ల ప్రక్రియను, ఉద్దేశపూర్వకంగా పండుగ రోజు వరకు సాగదీయడం వెనుక ఆంతర్యమేమిటి? కేవలం నిధులు కాజేసేందుకు ఈ చివరి నిమిషం నాటకమాడుతున్నారని అన్నారు.

పశువుల నిలయంగా పవిత్ర స్థలాలు

మరోవైపు క్షేత్రస్థాయిలో పరిస్థితి దారుణంగా ఉంది. మాతృశ్రీ నగర్ డివిజన్, ఆదిత్య నగర్ సర్వే నెంబర్ 80లోని ముస్లిం మైనార్టీ శ్మశాన వాటిక పశువుల సంచారంతో అపరిశుభ్రతకు నిలయంగా మారింది. తమ పెద్దల సమాధుల వద్ద ప్రార్థనలు చేసుకునే పవిత్ర స్థలాన్ని కనీసం శుభ్రం చేయించకపోవడం బాధాకరమని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులను ప్రశ్నిస్తే రేపు చేస్తాం అంటూ దాటవేత ధోరణి ప్రదర్శిస్తున్నారని మండిపడుతున్నారు.

నేడు పండుగ కాగా, టెండర్ల వివరాలు ఇలా ఉన్నాయి:

దీప్తి శ్రీ నగర్ (వార్డు 239): రూ. 69,457/- (ముగింపు: నేటి మధ్యాహ్నం 2.00 గంటలకు)మియాపూర్: రూ. 47,871/- (ముగింపు: నేటి మధ్యాహ్నం 2.00 గంటలకు)హఫీజ్‌పేట్ (వార్డు 236): రూ. 72,000/- (ముగింపు: నేటి మధ్యాహ్నం 2.00 గంటలకు)మాదాపూర్ (వార్డు 239): రూ. 1,22,000/- (ముగింపు: నేటి సాయంత్రం 5.00 గంటలకు)శేరిలింగంపల్లి సర్కిల్: రూ. 1,49,000/- (ముగింపు: నేటి ఉదయం 11.45 గంటలకు) నేటి మధ్యాహ్నం టెండరు ఖరారైతే, సాయంత్రం జరిగే పండుగకు ఏర్పాట్లు ఎప్పుడు చేస్తారు? ఇది ముమ్మాటికీ మైనార్టీల మనోభావాలతో ఆడుకోవడమేనని మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి మండిపడ్డారు. ఆమె ఆదిత్య నగర్ లోని శ్మశాన వాటికను స్వయంగా పరిశీలించి అధికారుల తీరుపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## భాగ్యరథి డిగ్రీ కాలేజీలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



కొంపల్లి మేజర్ న్యూస్ : భాగ్యరథి డిగ్రీ కాలేజీ ఆధ్వర్యంలో ఈ సంవత్సరం క్రీడా సమ్మేళనం భాగంగా నిర్వహిస్తున్న "భాగ్యరథి ఛాంపియన్స్ లీగ్ 2026" క్రికెట్ టోర్నమెంట్‌ను హెచ్‌ఎమ్‌టీ గ్రౌండ్‌లో సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ సామాజిక కార్యకర్త ఆకుల సతీష్ హాజరై టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఆయనతో పాటు అమ్మేశ్వరి, ఈశ్వర్ రెడ్డి, కళాశాల డైరెక్టర్ నల్ల జై శంకర్ గౌడ్, ప్రిన్సిపాల్ నవీన్ రాజ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి విద్యతో పాటు క్రీడలు కూడా అవసరమని, క్రీడలు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, జట్టు భావనను పెంపొందిస్తాయని తెలిపారు. ఇలాంటి టోర్నమెంట్లు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచి, శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారుచేస్తాయని పేర్కొన్నారు. అనంతరం డైరెక్టర్ నల్ల జై శంకర్ గౌడ్ మాట్లాడుతూ భాగ్యరథి డిగ్రీ కాలేజీ విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ ప్రోత్సాహం అందిస్తుందని, భవిష్యత్తులో మరిన్ని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ప్రిన్సిపాల్ నవీన్ రాజ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ చురుగ్గా పాల్గొని కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. టోర్నమెంట్ ప్రారంభ మ్యాచ్‌తో పాటు, అతిథులు విద్యార్థులను ఉత్సాహపరిచి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, నాన్-టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కుటుంబంలో క్యాన్సర్ ఉంటే అప్రమత్తత తప్పనిసరి

## అవగాహనే ప్రాణరక్షక ఆయుధం: డా. రాజేష్ కుమార్ రెడ్డి అడపాల



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: కుటుంబాల్లో క్యాన్సర్ చరిత్ర ఉంటే ముందస్తు జాగ్రత్తలు తప్పనిసరి గా తీసుకోవాలని, అవగాహనతోనే ప్రాణాలను కాపాడుకోవచ్చని ఏషియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజి అండ్ యూరాలజి, బంజారాహిల్స్‌కు చెందిన కన్సల్టెంట్ యూరో--ఆంకాలజిస్ట్ డా. రాజేష్ కుమార్ రెడ్డి అడపాల తెలిపారు. భారతీయ కుటుంబాల్లో క్యాన్సర్‌ను విధి నిర్ణయంగా భావించి నిర్లక్ష్యం చేసే పరిస్థితి ఇప్పటికీ ఉందని ఆయన అన్నారు. అయితే కొన్ని కుటుంబాల్లో క్యాన్సర్ తరతరాలుగా వచ్చే అవకాశం ఉంటుందని, భయపడాల్సిన అవసరం లేకపోయినా ముందే తెలుసుకుని జాగ్రత్తలు తీసుకోవడం అత్యవసరమని సూచించారు. మూత్రవ్యవస్థకు సంబంధించిన క్యాన్సర్లు---మూత్ర పిండాలు, మూత్రాశయం, ప్రోస్టేట్, వృషణాలు---వాటిలో కుటుంబ వారసత్వం కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు .ఈ క్యాన్సర్లు ప్రారంభ దశలో నొప్పి లేకుండా నిశ్శబ్దంగా పెరుగుతాయని, అందువల్ల చాలా మంది రోగులు ఆలస్యంగా ఆసుపత్రులకు చేరుకుంటారని వివరించారు. కుటుంబంలో ఒకరికి లేదా అంతకంటే ఎక్కువ మందికి క్యాన్సర్ రావడం, చిన్న వయసులోనే క్యాన్సర్ నిర్ధారణ కావడం, ఒకే అవయవానికి సంబంధించిన క్యాన్సర్ పలువురికి రావడం వంటి లక్షణాలను హెచ్చరికలుగా పరిగణించాలన్నారు. ప్రత్యేకంగా బిఆర్సిఎ మ్యూటేషన్ ఉన్న కుటుంబాల్లో ప్రోస్టేట్ క్యాన్సర్ ప్రమాదం ఎక్కువగా ఉంటుందని, లించ్ సింద్రోమ్ ఉన్నవారిలో మూత్రాశయం, యూరేటర్ క్యాన్సర్లు, విహెచ్ఎల్ సింద్రోమ్ ఉన్న కుటుంబాల్లో మూత్రపిండ క్యాన్సర్ అవకాశాలు అధికంగా ఉంటాయని తెలిపారు. ఇలాంటి కుటుంబాల్లో జెనెటిక్ పరీక్షలు, రొటీన్ చెకప్‌లు, రక్తపరీక్షలు, అల్ట్రాసౌండ్ స్కాన్లు ఎంతో ఉపయోగకరమని చెప్పారు. ముందే గుర్తించిన క్యాన్సర్ చాలా సందర్భాల్లో నయం అవుతుందని, ఆలస్యంగా గుర్తిస్తే చికిత్స కష్టతరం అవుతుందని హెచ్చరించారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా ప్రతి కుటుంబం తమ ఆరోగ్య చరిత్రను తెలుసుకోవాలని, యువత కుటుంబంలో ఉన్న వ్యాధుల వివరాలను వైద్యులకు తెలియజేయడంలో వెనుకాడకూడదని డా. రాజేష్ కుమార్ రెడ్డి సూచించారు. నివారణ ఇంటి నుంచే ప్రారంభమవుతుందని ఆయన అన్నారు.

### జూబ్లీహిల్స్ ప్రింట్ మీడియా అసోసియేషన్ కోశాధికారిగా నరేంద్రుల అమర్ గుప్త



సోమాజిగూడ/మేజర్ న్యూస్ : జూబ్లీహిల్స్ ప్రింట్ మీడియా అసోసియేషన్ నూతన కమిటీ సభ్యుల ఎన్నికలు ఆదివారం బంజారాహిల్స్‌లోని ఎల్లారెడ్డి గూడాలో కోలాహలంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ ప్రింట్ మీడియా అసోసియేషన్ కోశాధికారి గా నరేంద్రుల అమర్ గుప్త ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా తనపై నమ్మకం ఉంచి జూబ్లీహిల్స్ ప్రింట్ మీడియా అసోసియేషన్ కోశాధికారి గా ఎన్నుకున్న అసోసియేషన్ సభ్యులకు, పాలకమండలి సభ్యులకు అమర్ గుప్త కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అయన మీడియా ముఖంగా మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ ప్రింట్ మీడియాలో కొనసాగుతున్న సభ్యులు మరియు విలేఖరుల సంక్షేమం, అభివృద్ధితో పాటు సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఎన్నో ఏళ్లుగా పత్రికా విలేఖరులుగా కొనసాగుతున్న నాటి సీనియర్ జర్నలిస్టు లతో పాటు.. నేటి పత్రికా జర్నలిస్ట్ లలో చాలవరకు ఎవరిని కూడా అటు ప్రభుత్వం తరపున కానీ, ఇటు స్థానిక ప్రజా ప్రతిధులు గాని ఎవరు, ఎన్నడూ కుడా వారి సంక్షేమం, అభివృద్ధితో పాటు సమస్యల పరిష్కారం దిశగా అడుగులు వేయ లేదని అన్నారు. ఇప్పటికైనా జిల్లా, రాష్ట్ర స్థాయిలో కొనసాగుతున్న పత్రికా విలేఖరులతో పాటు నియోజకవర్గ స్థాయిలో విధులు నిర్వహిస్తున్న పత్రికా విలేఖరుల సంక్షేమం, అభివృద్ధి పట్ల స్థానిక నియోజకవర్గ ప్రజా ప్రతిధులు, ప్రభుత్వంతో పాటు గుర్తింపు పొందిన జర్నలిస్ట్ సంఘాలు చొరవ చూపాలని కోరారు. ఇదే నేపథ్యంలో రానున్న రోజులలో జూబ్లీహిల్స్ ప్రింట్ మీడియా అసోసియేషన్ సభ్యుల సంక్షేమం, అభివృద్ధితో పాటు సమస్యల పరిష్కారం కొరకై జూబ్లీహిల్స్ ప్రింట్ మీడియా అసోసియేషన్ సభ్యుల సహకారంతో, పాలకమండలితో కలసి ఆ దిశగా కార్యాచరణ ఉంటుందని అమర్ గుప్త తెలిపారు.

## అంగరంగ వైభవంగా కార్వాన్ శ్రీసరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవ వేడుకల సంబరాలు






సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కార్వాన్ జియాగూడ కమేళా బైపాస్ రోడ్డు గిర్కాపల్లిలోని ఎస్.డి.ఏ.ప్యాలెస్ సమీపంలోగల ప్రముఖ విద్యా సంస్థ అయిన శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాల కార్వాన్ శాఖ ప్రాంగణంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి. రాజేశ్వరి సారథ్యంలో వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టి.వి. అర్టిస్ట్ అండ్ ఫిల్మ్ ఫేర్ అవార్డు గ్రహీత రూపాలక్ష్మి, శ్రీసరస్వతి విద్యా పీఠం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు టి. తిరుపతిరావులు,అతిథులుగా డా. విజయ్‌కుమార్, శ్రీవాత్సవ్,జిల్లా అధ్యక్షులు పరమానంద బన్సల్, జిల్లా కార్యదర్శి జమాల్‌పూర్ కార్ గంగాధర్,భాగ్యనగర్ విభాగ్ శైక్షణిక్ ప్రముఖ్ కాసోజు భూషణ్,సంగీత ప్రముఖ్ ఎం.సాయినాథ్, సమితి అధ్యక్షులు పుప్పాల వేంకటేశ్వర్‌రావు, రావుల కేశవరావు, పాఠశాల కమిటీ కార్యదరి చక్రవర్తుల శ్రీనివాస్,కోశాధికారి కాడిగే మురళీధర్‌రావు,కమిటీ సభ్యులు ఆశోక్,మాతృ భారతి అధ్యక్షురాలు భారతిలు విచ్చేసి,ప్రసంగించారు. ప్రారంభంలో పాఠశాల అధ్యక్షులు చాట్ల వజ్రలింగం శ్రీసరస్వతి విద్యా పీఠం ధ్వజమును ధ్వజారోహణ గావించారు. ఈ సందర్భంగా విద్యార్థిని,విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఎంతో మంత్రముగ్ధుల్ని చేశాయి. అనంతరం వివిధ అంశాల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ప్రత్యేకంగా ముఖ్య అతిథులచేత బహుమతిని ప్రధానం చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థులు,హితైషులు,పోషకులు,ఆచార్యులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కమనీయం చీకటి వెంకటేశ్వర స్వామి కళ్యాణం

### తిలకించిన భక్తజనం పాల్గొన్న నాయకులు

కందుకూరు, మేజర్‌న్యూస్ : కందుకూరు మండలం పులిమామిడిలో లక్ష్మీ సమేత వెంకటేశ్వర స్వామీ కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆదివారం పురోహితుల బాస్కర శర్మ ఆధ్వర్యంలో వేద బ్రాహ్మణోత్తముల వేద మంత్రాల మధ్య లక్ష్మీవెంకటేశ్వర కళ్యాణం జరిగింది. వివిధ ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో హజరై ఈ మహోత్సవాన్ని తిలకించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎంబడి రమేష్, మాజీ సర్పంచ్‌లు మాజీ సర్పంచ్, ఎంపీటీసీ ఆనేగౌని అంజయ్య గౌడ్, ఆనేగౌని దేవి పాండు గౌడ్, వత్తుల అనితశ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ ఆనేగౌని సంధ్యాదామోదర్ గౌడ్, మాజీ జడ్పీటీసీలు ఏనుగు జంగారెడ్డి, బొక్క జంగారెడ్డి, ఉపసర్పంచ్ రాములు, పంచాయతీ కార్యదర్శి రాజు గౌడ్, మాజీ ఉపసర్పంచ్ బాణాల వెంకటాచారీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుక్క పాండురంగారెడ్డి, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు,భక్తులు పాల్గొన్నారు.

# బేగంబజార్ పరిధిలో పర్యటించిన ఎండీ

● ఏళ్లనాటి డీప్ మాన్ హోల్ ధ్వంసం వల్ల సీవరేజ్ ఇబ్బందులు ● మురుగు సమస్యకు శాశ్వత పరిష్కారానికి చర్యలు



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): జలమండలి ఓ అండ్ ఎం డివిజన్-4, బేగంబజార్ లోని సమస్యాత్మకమైన ప్రాంతాలను ఎండీ అశోక్ రెడ్డి పరిశీలించారు. మొదటగా ఉస్మాన్ గంజ్ లో 400 మి.మీ. ఆర్సీసీ సీవర్ బీ--90 ప్రధాన సీవర్ లైన్ డీప్ మాన్ హోల్ శిథిలమైపోవడంతో అవుట్ లెట్ లేక సీవరేజ్ రహదారిపై పొంగడంతో అధికారులు కొత్త మాన్ హోల్ నిర్మిస్తున్నారు. ఈ నేపథ్యంలో జలమండలి ఎండీ అశోక్ రెడ్డి సోమవారం ఆ ప్రాంతాన్ని సందర్శించి డీప్ మాన్ హోల్ పునర్నిర్మాణ పనులను పరిశీలించి, శాశ్వత పరిష్కరానికి అధికారులతో చర్చించారు. దీర్ఘకాలంగా కొనసాగుతున్న సీవరేజ్ ఓవర్‌ఫ్లో సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం జీహెచ్ఎంసీ అధికారులతో సమన్వయం చేస్తూ సమగ్ర సీవరేజ్ నెట్‌వర్క్ ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఫీల్‌ఖానా, ఉస్మాన్ గంజ్, బేగంబజార్ ప్రాంతంలో జీహెచ్ఎంసీ వాననీటి కాలువ ఉండడం, కొన్ని సీవరేజ్ లైన్లు వాననీటి కాలువ అనుసంధానం అయినట్టు గుర్తించారు. దీంతోపాటు ఉస్మాన్ గంజ్ ప్రధాన రహదారిపై గత 4 సంవత్సరాల క్రితం కోవిడ్ సమయంలో జీహెచ్ఎంసీ కొత్త రోడ్, నాలా పైకప్పు నిర్మించే క్రమంలో.. పైపు లైన్ తో పాటు కొన్ని మ్యాన్ హోల్స్ ధ్వంసం చేసి నాలా లోకి మళ్లించింది. వర్షా కాలంలో అందులో పూడిక పేరుకుపోయి.. మరికొన్ని సీవరేజ్ లైన్లు వెనక్కి వచ్చి ఈ ప్రాంతాల్లో తరుచూ మురుగు రహదారులపైకి పొంగుతోంది. ఈ సమస్యను తాత్కాలికంగా పరిష్కరించడానికి ధ్వంసమైన మ్యాన్ హోళ్లను పునర్మించి, రోడ్డులో పూడికుపోయిన మ్యాన్ హోళ్లను గుర్తించి డీ సిల్టింగ్ చేసి రోడ్డు మీద పారుతున్న మురుగును ఈ డ్రెయిన్ కి మళ్లించి శాశ్వత పరిష్కారంగా ఉస్మాన్ గంజ్ బ్రిడ్జి అవతల వైపున్న జలమండలి సీవరేజ్ లైన్ కు కొత్త కనెక్టివిటీ పైపు లైన్ ను నిర్మించాలని, జిహెచ్ఎంసి అధికారులతో సమన్వంతో పని చేయాలని సూచించారు. అలాగే వర్షపు నీటి కాల్వలో మురుగు చేరకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాంటి పాయింట్లను గుర్తించి వర్షపు నీటి కాల్వ నుంచి సీవరేజ్ లైన్ ను వేరు చేసి ప్రణాళికలు రూపొందించుకోవాలని ఎండీ అశోక్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సీజీఎం ప్రభు, జీఎం, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పేదలకు వైద్య సేవలకు ప్రాముఖ్యత

## మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: నిరుపేదలకు వైద్య సేవలకు అధిక ప్రాముఖ్యతను కల్పిస్తామని, విద్య, వైద్య రంగాలను పేదలకు చేరువలో నిలుపుతామని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గానికి చెందిన నామాలగుండు ప్రాంతంలోని రాచమల్ల నవీన్ తీవ్ర అస్వస్థతకు గురై, సీతాఫలమండిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని సహాయానికై ఆశ్రయించారు. వెంటనే స్పందించిన శాసనసభ్యులు పద్మారావు గౌడ్ ఆయనకు రూ.రెండు లక్షల విలువజేసే వైద్య సేవలను పొందేందుకు వీలుగా ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఎల్.ఓ.సి.పత్రాన్ని సమకూర్చి సోమవారం తన కార్యాలయంలో అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదలకు వైద్య సేవలను అందించడంలో తాము అగ్ర స్థానంలో నిలుస్తామని అన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గానికి చెందిన ప్రజల సమస్యల పరిష్కారానికి సీతాఫలమండిలోని తమ క్యాంపు కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక నేతలు, అధికారులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే వివేకానంద



జీడిమెట్ల మేజర్ న్యూస్ : 131 కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని పద్మా నగర్ ఫేజ్--1లో సుమారు రూ.43.00 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు పనులను సోమవారం బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 12 సంవత్సరాల కాలంలో పద్మా నగర్ ఫేజ్ 1 కాలనీని మౌలిక వసతుల కల్పనలో ఆదర్శవంతంగా అభివృద్ధి చేసినట్లు తెలిపారు. రహదారులు, డ్రైనేజీ, వీధి దీపాలు తదితర మౌలిక వసతులతో కాలనీ అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. సంక్షేమ సంఘం సభ్యులు ఇప్పటివరకు చేపట్టిన అభివృద్ధి పనులను గుర్తుచేస్తూనే, కొత్త అవసరాలను కూడా తమ దృష్టికి తీసుకువస్తూ కాలనీ అభివృద్ధికి నిరంతరం కృషి చేయడం సంతోషకరమని ఎమ్మెల్యే అన్నారు. రానున్న రోజుల్లో కూడా పద్మా నగర్ ఫేజ్--1తో పాటు నియోజకవర్గంలోని అన్ని కాలనీల అభివృద్ధికి తన సంపూర్ణ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కెఎం.గౌరీష్, వాటర్ వర్క్స్ ఏఈ రవి,ఎస్సై ఏ.వినోద్ కుమార్, కాలనీ అధ్యక్షులు సత్తిరెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్, ప్రధాన కార్యదర్శి దేవేందర్ రెడ్డి, కోశాధికారి ప్రసాద్ రావు, సలహాదారులు సభ్యులు ముత్యాలు, శివనాగిరెడ్డి జయసింహారెడ్డి, కాసింపిరా, సభ్యులు సత్యం, వేణు, కృష్ణారావు, మోహన్, సుబ్బారెడ్డి, రంగసుబ్బయ్య, భాస్కర్ రెడ్డి, రమణారెడ్డి, సందీప్ రెడ్డి, వినోద్ సింగ్, సుబ్బారావు, సురేందర్ రెడ్డి, సంగమేశ్వర రావు, చంద్రమౌళి, బొంబాయి శ్రీనివాస్, ప్రభంజన్ రెడ్డి, నరసింహారెడ్డి చంద్ర, భాస్కర్ చారి, రాజు, వినోద్, సుధాకర్, శివ మరియు కాలనీ మెంబెర్స్ విజయ, సాంబశివరావు, వినోద్ కుమార్, సుధాకర్, గురుబ్రహ్మం, శంకరయ్య, సంజీవరెడ్డి, రామారావు, మూర్తి,వెంకట్ రావు, సూర్యనారాయణ,రమణయ్య, శ్రీనివాస్, సీనియర్ నాయకులు కిషోర్ చారి, పప్పిరెడ్డి సురేందర్ రెడ్డి, శ్రీనాథ్, కళ్యాం శ్రీనివాస్ గౌడ్, సుధాకర్ రెడ్డి, వెంకటేష్, దుర్గా రావు, కెపి.వినయ్, రమణా రెడ్డి, ఎండి.నజీర్, అజయ్, మహేష్, ఖలీల్, మధుకర్ రెడ్డి, భగవాన్ రెడ్డి, జయం చారి, రమేష్, అజయ్, ఆంజనేయులు, బొంబాయి శ్రీను, శివా, శ్రీధర్ రెడ్డి, కిరణ్ యాదవ్, సత్యనారాయణ యాదవ్, ఎషబోయిన రాజు తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి నియోజకవర్గం సమగ్ర అభివృద్ధే ధ్యేయం

## ఎమ్మెల్యే గాంధీ



మియాపూర్,మేజర్ న్యూస్ : రూ.2 కోట్ల 17 లక్షల రూపాయల తో మియాపూర్ డివిజన్ పరిధిలోని కృషి నగర్, ప్రగతి ఎనక్లేవ్, హెచ్ ఎం టి స్వర్ణపురి కాలనీ, బీకే ఎనక్లేవ్, న్యూ కాలనీ, మయూరి నగర్ కాలనీల లో సీసీ రోడ్లు, కమ్యూనిటీ హాళ్లు మరియు పార్క్ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా హాజరై కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి శంకుస్థాపన చేశారు.అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం శేరిలింగంపల్లి నియోజకవర్గం సమగ్ర అభివృద్ధే తమ ధ్యేయమని తెలిపారు. మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని, అభివృద్ధి పనులను నాణ్యతతో, వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో ఈ-ఆఫీస్ వ్యవస్థ ప్రారంభం



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం రమేష్, డీసీపీ క్రైమ్స్ ముత్యం రెడ్డి, డీసీపీ సైబర్ క్రైమ్స్ వై.వి.ఎస్. సుధీంద్రలతో కలిసి సైబరాబాద్ పోలీసు కమిషనర్ కార్యాలయ చాంబర్‌లో ఈ-ఆఫీస్ (వ-ాటటఅషెవ) వ్యవస్థను అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాల్లో పేపర్‌లెస్ విధానాన్ని అమలు చేయడం, డిజిటల్ మార్పిడిని వేగవంతం చేయడం ఎంతో ముఖ్యమని కమిషనర్ పేర్కొన్నారు.ఈ-ఆఫీస్ వ్యవస్థ ద్వారా ఫైల్‌ల ట్రాకింగ్ సులభతరం కావడం, బాధ్యతాయుత పరిపాలనను బలోపేతం చేయడం, నిర్ణయాల్లో జాప్యాన్ని తగ్గించడం, విభాగాల మధ్య సురక్షిత డిజిటల్ సహకారాన్ని ప్రోత్సహించడం జరుగుతుంది. సంప్రదాయ ఫైల్ నిర్వహణ విధానాన్ని డిజిటల్ రూపంలో ప్రతిబింబిస్తూ, ఆటోమేషన్ ద్వారా అధిక సామర్థ్యాన్ని అందించే వర్క్‌ఫ్లో ఆధారిత వ్యవస్థగా ఇది రూపొందించబడింది.ఈ వ్యవస్థలో వచ్చిన పత్రాల నమోదు, ఫైల్ సృష్టి, రసీదులు మరియు ఫైళ్ల కదలిక, రియల్-టైమ్ ట్రాకింగ్, రికార్డుల భద్రపరచడం వంటి అన్ని దశలు ఉంటాయి. డేటా భద్రత, సమగ్రతను నిర్ధారించడం తో పాటు, ఎప్పుడైనా, ఎక్కడినుంచైనా ప్రాప్తి కల్పిస్తుంది. విధానాల ప్రమాణీకరణ, టర్న్-అరౌండ్ టైమ్ తగ్గింపు, సమర్థవంతమైన వనరుల వినియోగం ద్వారా ప్రభుత్వ పని సంస్కృతిలో సానుకూల మార్పు తీసుకురావడం దీని లక్ష్యం.పేపర్‌లెస్ పాలన పరిపాలనా సామర్థ్యాన్ని మెరుగుపరచాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఈ-ఆఫీస్ వ్యవస్థ అమలుకు ఆదేశాలు జారీ చేసింది. జాతీయ ఈ-గవర్నెన్స్ ప్రణాళిక (చీవ+ూ) కింద అభివృద్ధి చేసిన ఈ ప్లాట్‌ఫామ్ ఎలక్ట్రానిక్ ఫైల్ కదలిక, వర్క్‌ఫ్లో ఆటోమేషన్, డాక్యుమెంట్ ట్రాకింగ్ సురక్షిత భద్రపరిచే సౌకర్యాలను అందిస్తుంది.ఈ-ఆఫీస్ వ్యవస్థను సాఫీగా అమలు చేసేందుకు సంబంధిత విభాగాలకు అవసరమైన శిక్షణ సాంకేతిక సాయాన్ని అందిస్తామని అధికారులు తెలిపారు.

సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా
ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్ఆర్
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

# దీర్ఘకాలంగా ఉన్న పెండింగ్ సమస్యలు పరిష్కరించండి

## హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్ బీఎండీకి వాటర్ వర్క్స్ ఎంప్లాయిస్ యూనియన్ తెలంగాణ వినతి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : వాటర్ వర్క్స్ ఎంప్లాయిస్ యూనియన్ తెలంగాణ (2873) యూనియన్ అధ్యక్షులుజి. రాంబాబు యాదవ్ , ప్రధాన కార్యదర్శి ఎల్లమ్మయ్య యూనియన్ కార్యవర్గ సభ్యాలు హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్ బీ మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి దీర్ఘకాలం నుండి పెండింగ్‌లో ఉన్న సమస్యలు, డిమాండ్స్ మరియూ గ్రేవాన్సీస్ బోర్డు పరిధిలో పెండింగ్ లో ఉన్నవిషయాలపై వినతిపత్రం అందజేశారు. ముఖ్యంగా కుట్టు ఛార్జీలతో కూడిన యూనిఫాం వస్త్రం మంజూరు చేయాలని, బోర్డు ఏర్పాటు , డే క్యాష్ ఇన్సెంటివ్ అన్ని ఉద్యోగులకు అందించాలని కోరారు. బస్‌పాస్ ఛార్జీలు మరియు కన్వేయన్స్ ఛార్జీల పెంపు , బోర్డు కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్న బదిలీ దరఖాస్తు లను పరిశీలన చేయండని, బోర్డు కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్న పదోన్నతుల ద్వారా ఖాళీ అయిన పోస్టు లు నింపాలని కోరారు. అంతే కాకుండా టెక్నికల్ ఆఫీసర్, జూనియర్ టెక్నికల్ఆఫీసర్ (అన్ని శాఖలు), జూనియర్ టెక్నికల్ ఆఫీసర్ ,అసిస్టెంట్ (పి?ఎ)/(ఎఫ్?ఎ) పోస్టులను భర్తీ చేయడానికి సరైన చర్యలు తీసుకోవాలని కోరారు. అర్హత కలిగిన ఉద్యోగులతో వాటర్ ట్యాంకర్ ఫిల్లింగ్ స్టేషన్లలో కొంతమంది సిబ్బందిని తిరిగి నియమించాలన్నారు. వారు వివరించిన విషయాల పై మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి సానుకూలంగా స్పందించి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, డైరెక్టర్ పర్సనల్ కి ఫైల్ మూవ్మెంట్ చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. ఎండీని కలిసిన వారిలో యూనియన్ అసోసియేట్ అధ్యక్షులు జి. లక్ష్మీనారాయణ, మేడ్చల్ శ్రీనివాస్ , చీఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ జమీల్ అహ్మద్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ కొకపేట జంగయ్య, రాంచంద్రం రెడ్డి, జి. వెంకటేష్ యాదవ్ ఉన్నారు.

# నిరుపేదలకు కొండంత అండ జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్

▶▶ పేదింటి ఆడబిడ్డల పెళ్ళికి రూ.21వేల ఆర్థిక సహాయం, మేనమామ కానుకగా పట్టుచీర ▶▶ ట్రస్ట్ ద్వారా నిత్యాన్నదానంతో పేదలు,బాటసారులు,అనాధల కడుపు నింపుతున్న దశరథ్‌నాయక్ ▶▶ మండల వ్యాప్తంగా అనుకోని విధంగా మృతిచెందిన, ప్రమాదాలకు గురైన పేదలకు ఆర్థిక సహాయం అందించి ఆదుకుంటున్న దశరథ్‌నాయక్‌కు అన్నివర్గాల జేజేలు



కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 02): పక్కింటి వారు కష్టాలో ఉంటే సైతం పట్టించుకోని వారు ఉన్న ఈ రోజుల్లో ఆపదలో ఉన్న అభాగ్యులు, పేదలకు కొండంత అండగా తానున్నానని ఆర్థిక తోడ్పాటు, మనోధైర్యంతో చేయూతనందించి ఆదుకుంటున్నారు జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ అధినేత, కడ్తాల్ మాజీ జడ్‌పిటిసి, లంబాడహక్కుల పోరాటసమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్‌నాయక్. సామాన్య గిరిజన కుటుంబంలో జన్మించి చిన్నతనం నుండే పేదల కష్టాలు, ఇబ్బందులను కళ్ళారా చూసిన ఆయన కడ్తాల్ మండల వ్యాప్తంగా గ్రామాలు, తాండాల పేదలు ఎవరైనా ఆపదలో ఉంటే రాజకీయాలు, కులమతాలకు అతీతంగా ఆర్థిక సహాయాలు అందజేస్తూనే నిరుపేదల ఆడబిడ్డల వివాహాలకు 21వేల రూపాయల ఆర్థిక తోడ్పాటునందించి మేనమామ కానుకగా పట్టుచీర అందించి పేదల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకుంటున్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధినేత జర్పుల దశరథ్‌నాయక్ మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ తనకు రాజకీయాలు ముఖ్యం కాదని, చిన్నతనంలోనే అకాల మరణం పొందిన తన కుమారుడు దివంగత రాధాకృష్ణ స్మారకార్థం ఏర్పాటుచేసిన రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పేదలకు సేవ చేయాలన్న సంకల్పంతో ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. రాబోవు రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి పేదలందరికి అండగా ఉంటానని తెలిపారు. కడ్తాల్ మండల కేంద్రానికి వివిధ పనులపై వచ్చిపోయే బాటసారులు, పేదలు, అనాధల కడుపు నింపాలన్న లక్ష్యంతో తన నివాసంలో నిత్యం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు.



**మృతుడి కుటుంబానికి రూ. 5వేల ఆర్థిక సహాయం**

కడ్తాల్ మండలం అన్మాస్‌పల్లి గ్రామ పంచాయతీ పరిధిలో జంబుల బావితాండకు చెందిన కొర్ర గుండియా గతకొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం రాత్రి మృతిచెందాడు. ఈ మేరకు అన్మాస్‌పల్లి సర్పంచ్ శీనునాయక్ ద్వారా విషయం తెలుసుకున్న రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ అధినేత, లంబాడ హక్కులపోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు, కడ్తాల్ మాజీ జడ్‌పిటిసి జర్పుల దశరథ్ నాయక్ సోమవారం జంబులబావితాండకు చేరుకొని కొర్ర గుండియా మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబీకులను ఓదార్చి అధైర్యపడవద్దని అండగాతామున్నామని ధైర్యం చెప్పి తన ట్రస్ట్ ద్వారా తక్షణసహాయంగా 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా స్థానిక సర్పంచ్ శ్రీనునాయక్ మృతుడి కుటుంబీకులకు 2వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సేవ్యానాయక్, ప్రియా రమేష్, ఉప సర్పంచ్ మహేష్ యాదవ్, వార్డు సభ్యులు దేవుల నాయక్, ప్రశాంత్, జగన్‌గౌడ్, రేణుక శివ, శాంతి, కృష్ణ, మల్లేష్, నాయకులు కుమార్ గౌడ్, పాండు, రమేష్, ప్రేమ్, రామకృష్ణ, సక్రు, శివ, శీను, జగన్, చందు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించాలి

★ మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జీ అందెల శ్రీరాములు



కందుకూరు, మేజర్‌న్యూస్( పిబ్రవరి 02): గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించుకోవాలని మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జీ,రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ అందెల శ్రీరాములు అన్నారు.కందుకూరు మండలం పులిమామిడి పరిధిలో చీకటి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి ఎడ్ల పందాలను ప్రారంభించారు.శ్రీరాములుకు స్థానిక సర్పంచ్ ఎంబడి రమేష్, పాలక వర్గం ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. ఈసందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ.. దేవాలయాలలో ఉత్సవాలు భక్తితో పాటు, ఆహ్లాద వాతావరణం ఏర్పడుతుందని అన్నారు. కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ ఎల్మటి దేవేందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ పాపగల్ల రాములు, వారు సభ్యులు, అనురాధ, రవి, వెంకటయ్య,మల్లేష్ , మహేష్,అంజయ్యయాదవ్, మల్లేష్ యాదవ్, మాజీ ఉపసర్పంచ్ వెంకటచారీ, ప్రవీణ్, సాయి బూత్ అధ్యక్షులు బండ నగేష్, మహేష్,బీజేపీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



# వైభవంగా రేణుక ఎల్లమ్మ తల్లి, మల్లన్న స్వామి కళ్యాణోత్సవం



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని బౌరంపేట్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణం, మల్లన్న స్వామి కళ్యాణం జాతర మహోత్సవం సోమవారం వైభవంగా నిర్వహించారు. ఈ జాతరకు ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన రేణుక ఎల్లమ్మ తల్లి, మల్లన్న స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ రేణుక ఎల్లమ్మ తల్లి, మల్లన్న స్వామి ఆశీస్సులు, దీవెనలు నియోజకవర్గ ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. ఇలాంటి సంప్రదాయ పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాలు, ప్రజల మధ్య ఐక్యతను మరింత బలపరుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పద్మా రెడ్డి, వెంకటేష్ యాదవ్, యాదవ రెడ్డి, నాగరాజ్ యాదవ్, మల్లేష్ ముదిరాజ్, బల్వంత్ రెడ్డి, జంగారెడ్డి, మాజీ కౌన్సిలర్ పీసరి కృష్ణారెడ్డి, బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, కూన రఘు, ప్రభాకర్ రెడ్డి, జైరాం తదితర నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# బీఎస్ఎన్ఎల్‌తో వయాశాట్ జట్టు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : డైరెక్ట్ టు డివైజ్ సేవలు అందించే దిశగా ప్రభుత్వ రంగ దిగ్గజం బీఎస్ఎన్ఎల్ తో కలిసి పని చేస్తున్నట్లు అంతర్జాతీయ శాటిలైట్ కమ్యూనికేషన్ సేవల సంస్థ వయాశాట్ ఇండియా ఎండీ గౌతమ్ శర్మ తెలిపారు. భారత్‌లో మూడు దశాబ్దాలుగా కార్యకలాపాలు సాగిస్తున్నట్లు తెలిపారు. దేశీయంగా డిఫెన్స్ , ఏవియేషన్ మార్కెట్‌లో భారీగా అవకాశాలు ఉన్నాయని, వాటిని అందిపుచ్చుకోవడం పై మరింతగా దృష్టి పెడుతున్నామని వివరించారు.భారత్‌లో తమకు నాలుగు గ్రౌండ్ స్టేషన్‌లు ఉన్నాయని, హైదరాబాద్, చెన్నైలోని ఇంజనీరింగ్ కేంద్రాలు కలిపి సుమారు 350 మంది సిబ్బంది ఉన్నారని గౌతమ్ శర్మ పేర్కొన్నారు. గ్లోబల్ కార్యకలాపాల్లో వారి పాత్ర కీలకంగా ఉంటుందన్నారు. భారతీయ నేవీ శాట్ కామ్ వ్యవస్థను ఆధునీకరించేందుకు వయాశాట్ తో బీఎస్ఎన్ఎల్ ఒప్పందం కుదుర్చుకుందని వెల్లడించారు. ప్రస్తుతం అంతర్జాతీయంగా 60కి పైగా విమానయాన సంస్థలకు సంబంధించి రోజుకు సుమారు 14 వేల విమానాల్లో ఇన్‌ఫ్లయిట్ కనెక్టివిటీ సేవలు అందిస్తున్నట్టు తెలిపారు. కాగా తాజాగా శాటిలైట్ కమ్యూనికేషన్స్ కంపెనీ వయాశాట్ మరియు ప్రభుత్వ టెలికాం సంస్థ బీఎస్ఎన్ఎల్ కలిసి భారతదేశంలో విప్లవాత్మకమైన మార్పుల కోసం ఒప్పందం కుదుర్చుకొనడం ద్వారా ఈ భాగస్వామ్యం ముఖ్యంగా డైరెక్ట్–టు–డివైస్ (డీ2డీ ) కనెక్టివిటీ, డ్రోన్ టెక్నాలజీ మరియు సముద్ర రక్షణ వ్యవస్థలను ఆధునీకరించడంపై దృష్టి పెడుతుంది.

# రైతులకు యూరియాను పారదర్శకంగా అందించేదుకే ఆన్‌లైన్ విధ్యానం..

▶▶ మండల వ్యవసాయ శాఖ అధికారి నిశాంత్‌కుమార్..

▶▶ యూరియా కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిన....

ఫరూఖ్‌నగర్,మేజర్‌న్యూస్( ఫిబ్రవరి 02) : రైతులకు యూరియాను పారదర్శకంగా, సమర్థవంతంగా అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం యూరియాను ఆన్‌లైన్‌లో క్రయవిక్రయాలు చేపట్టినట్లు మండల వ్యవసాయశాఖ అధికారి నిశాంత్‌కుమార్ అన్నారు. సోమవారం పట్టణంలోని యూరియా దుకాణాన్ని పరిశీలించారు. ఈ సంధర్భంగా నిశాంత్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి రైతు యూరియాను సెల్ ఫోన్‌లోనే ప్రత్యేక యాప్ ద్వార స్తాక్ వివరాలతోపాటు కొనుగోలు చేసేందుకు ముందస్తుగా బుకింగ్ చేసుకోవచ్చు అని తెలిపారు. యూరియా కొనుగోలు సమయంలో దుకాణాల వద్దకాని పీఏసీ కేంద్రాల వద్ద కాని రైతులు క్యూలైన్‌లో నిలబడి ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ప్రభుత్వం గమనించి ఫర్టిలైజర్ యాప్‌ను రూపొందించిందని తెలిపారు.

# లేబర్ కోడ్స్ వెంటనే రద్దు చేయాలి

## ఈ నెల 12న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి: డీవైఎఫ్ఐ పిలుపు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కార్పొరేట్ శక్తులకు మేలు చేసేలా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక 'లేబర్ కోడ్స్'ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, సీఐటీయూ తదితర కార్మిక సంఘాల పిలుపు మేరకు ఈ నెల 12న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు, రైతులు, యువత, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొనాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) మేడ్చల్ జిల్లా కమిటీ పిలుపునిచ్చింది. ఈ సమ్మెకు మద్దతుగా సోమవారం జిల్లా నాయకులు చైతన్య రెడ్డి పత్రికా ప్రకటన విడుదల చేశారు. లేబర్ కోడ్స్ అమలులోకి వస్తే దేశం మళ్లీ బానిస వ్యవస్థ వైపు నడిచే ప్రమాదం ఉందని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. ఈ చట్టాల ద్వారా యాజమాన్యానికి కార్మికులను ఇష్టానుసారంగా నియమించుకునే, తొలగించే అధికారం లభిస్తుందని, ఫలితంగా శాశ్వత ఉద్యోగాలు తగ్గి కాంట్రాక్ట్, క్యాజువల్ ఉద్యోగాలు పెరుగుతాయని పేర్కొన్నారు. దీంతో కోట్లాది మంది కార్మికులు ఉద్యోగ భద్రత కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కొత్త చట్టాల ప్రకారం రోజుకు 8 గంటల బదులు 12 గంటల వరకు పని చేయించే అవకాశం ఉండటంతో కార్మికుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందని, అదనపు పని చేసినా సరైన ఓవర్‌టైమ్ వేతనం ఉండదని విమర్శించారు. ఇది కార్మికుల కుటుంబ, సామాజిక జీవనాన్ని కూడా దెబ్బతీస్తుందని తెలిపారు. ట్రేడ్ యూనియన్ల హక్కులను హరిస్తూ, సమ్మెకు ముందస్తు నోటీసులు, అనుమతులు తప్పనిసరి చేయడం ద్వారా సంఘటిత పోరాటాలను అణిచివేయాలనే కుట్ర ఈ చట్టాల్లో స్పష్టంగా కనిపిస్తోందని ఆరోపించారు. అలాగే ఈఎస్ఐ, పీఎఫ్, గ్రాట్యుటీ వంటి సామాజిక భద్రతా పథకాలు బలహీనపడతాయని, ముఖ్యంగా అసంఘటిత రంగ కార్మికులు ఎలాంటి రక్షణ లేకుండా మిగిలిపోతారని తెలిపారు. లేబర్ కోడ్స్ వల్ల లాభపడేది కేవలం కార్పొరేట్ సంస్థలేనని, నష్టపోయేది దేశ సంపదను సృష్టించే కార్మిక వర్గమేనని డీవైఎఫ్ఐ స్పష్టం చేసింది. ఇది కేవలం కార్మికుల సమస్య మాత్రమే కాదని, ప్రజాస్వామ్యంపై జరుగుతున్న దాడిగా ప్రజలు భావించాలని, లేబర్ కోడ్స్ రద్దయ్యే వరకు పోరాటం ఆగదని ప్రకటించారు. ఈ నెల 12న జరగనున్న దేశవ్యాప్త సమ్మెను కార్మికులు, యువత, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# కేంద్ర బడ్జెట్‌లో విద్యారంగానికి జరగని న్యాయం

### రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి, తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్, ముత్యాల రవీందర్



హైదరాబాద్, మేజర్ న్యూస్: ఎప్పటిలాగే విద్య పట్ల కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి ఈ బడ్జెట్ లో కూడా స్పష్టంగా కనబడుతుంది. ప్రతీ కేంద్ర బడ్జెట్‌లోనూ విద్యా రంగానికి అన్యాయం జరుగుతున్నది. అంతర్జాతీయంగా నాలుగో ఆర్థిక శక్తిగా భారత్ ఎదిగిందని చెప్పుకుంటున్న మోడీ ప్రభుత్వం తమ 12 ఏళ్ల పాలనలో విద్యారంగానికి మాత్రం తగినమొత్తంలో కేటాయించడం లేదు. ఈ సంవత్సరం రూ. 53.5 లక్షల కోట్ల మొత్తం బడ్జెట్లో విద్యకు కేటాయించిన నిధులు కేవలం రూ. 1,39,289 కోట్లు మాత్రమే. ఇది మొత్తం బడ్జెట్లో 2.6 శాతం మాత్రమే! ఈ నిధులు గత ఆర్థిక సంవత్సర మొత్తం 50.65 లక్షల కోట్ల బడ్జెట్లో విద్యకు కేటాయించిన రూ. 1,28,650 కోట్లతో పోల్చినప్పుడు అంకెల్లో పెరిగినట్లు కనిపించినప్పటికీ మొత్తం బడ్జెట్లో ప్రగతిశీల పెరుగుదల లేదు. కొఠారి కమిషన్ సిఫార్సుల ప్రకారం 6% బడ్జెట్ కేటాయింపులు లేకుండా ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రసంగాలు ఎన్ని చేసినా క్షేత్రస్థాయిలో పేద, మధ్యతరగతి ప్రజలకు విద్య అందని ద్రాక్షగానే మిగులుతుంది. బడ్జెట్లో కనీసం 6% కేటాయింపులు చేసినప్పుడే భారత్ అన్ని రంగాలలో వికసిస్తుందని టిపిటిఎఫ్ అదనపు కార్యదర్శి ముత్యాల రవీందర్ పేర్కొన్నారు.

# వైభవంగా జాన్సన్ గ్రామర్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : నగరంలోని జాన్సన్ గ్రామర్ స్కూల్ ఎల్.బి. నగర్ మరియు కుంట్లూర్ శాఖల వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. "రైజ్ – మీలోని అంతర్గత శక్తిని మేల్కొల్పండి" అనే నినాదంతో నిర్వహించిన ఈ వేడుక విద్యార్థుల ప్రతిభకు అద్దం పట్టింది. ప్రార్థనా గీతంతో ప్రారంభమైన ఈ కార్యక్రమం, వందేమాతరం 150 సంవత్సరాల వేడుకలను స్మరించుకుంటూ పాఠశాల గీతాలాపనతో ఎంతో ఉత్సాహంగా సాగింది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా భారతీయ పాఠశాల విద్యా ధ్రువీకరణ మండలి ప్రతినిధి డా. డేనియల్ గాడ్విన్ అథిష్టం హాజరయ్యారు. గౌరవ అతిథులుగా పాఠశాల చైర్మన్ డా. బి. మల్లికార్జున రావు, ప్రిన్సిపల్ అనిల్ ఇజ్రాయెల్ పాల్గొన్నారు. విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా, సమాజానికి ఉపయోగపడే గొప్ప వ్యక్తులుగా ఎదగాలని వారు ఈ సందర్భంగా ఆకాంక్షించారు. సాంస్కృతిక ప్రదర్శనలు ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. స్వామి వివేకానంద బోధనలు నేటి తరానికి ఎంత అవసరమో వివరిస్తూ విద్యార్థులు చేసిన ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. రతన్ టాటా, ఏ.పి.జే. అబ్దుల్ కలాం, దశరథ్ మాంఝీ వంటి మహానుభావుల జీవిత గాథలను ప్రేరణాత్మక నాటికల ద్వారా విద్యార్థులు ప్రదర్శించారు. హృదయాన్ని తాకే ప్రసంగాలు, లయబద్ధమైన నృత్యాలతో విద్యార్థులు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. చివరిగా, వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పురస్కారాలను అందజేశారు. విద్యా రంగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి అకడమిక్ ఎక్సలెన్స్ అవార్డులు, జాతీయ స్థాయి క్రీడల్లో రాణించిన 13 మంది విద్యార్థులకు క్రీడా పురస్కారాలను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ వేడుక విద్యార్థులలో నూతన ఉత్సాహాన్ని, స్ఫూర్తిని నింపిందని పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది.

# ఆయుష్షును పెంచే ఆయుర్వేద ఉత్పత్తులను వాడుదాం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : మానవాళి ఆయుష్షుని పెంచేవి ఆయుర్వేద ఉత్పత్తులని వ్యాధుల నివారణకు వాడాలని చరకుడు ఆయుర్వేద ఫార్మసీ ప్రొప్రైటర్స్ కొండా మాధవి, శ్రీనివాస్ పండిట్ తెలిపారు. సోమవారం హైదర్గూడా ఎన్ఎస్ఎస్ భవనంలో ముఖ్య అతిథుల చేతుల మీదుగా వారు తయారు చేసిన ఆరు రకాల ఆయుర్వేద ఉత్పత్తులను విడుదల చేశారు. సెంట్రల్ సెన్సార్ బోర్డు మెంబరు మొగిలిపల్లి ఉపేందర్ గుప్తా, గురువులు బ్రహ్మచారి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిట్టిబాబు నాయక్, డిసిసిబి మాజీ డైరెక్టర్ సజ్జల రవీందర్ రెడ్డి, తెలంగాణ జర్నలిస్టుల సంఘం జేఏసీ రాష్ట్ర కోఆర్డినేటర్ కీర్తి సంతోష్ రాజు, మూలికా పరిశోధకులు బోళ్ళ సుధాకర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యత, శుభ్రత, శాస్త్రీయత పద్ధతిలో ప్రకృతి సిద్ధ వనమూలికలతో మందులను తయారు చేసినట్లు తెలిపారు. వీటిని అందరూ వాడాలని తద్వారా ఆయుర్వేదం కాపాడబడుతుందని చెప్పారు. రాగి పాత్రతో ఆవు పాలతో శుద్ధి చేసిన ఈ ఆయుర్వేద ఉత్పత్తులు అన్ని రకాల వ్యాధులకు పనిచేస్తాయని అన్నారు. షుగర్, క్యాన్సర్, వ్యాధి నిరోధక బూస్టర్, వాత నిర్మూలన గుళికలు, గ్యాస్ ట్రబుల్, రక్తనాళాల శుద్ధి , మానని పుండ్లు, ఫైల్స్ వంటి వ్యాధుల ఉత్పత్తులను ఈ సందర్భంగా వారు విడుదల చేశారు. ప్రొప్రైటర్ కొండా మాధవి మాట్లాడుతూ తమకు బోడుప్పల్లో ప్రధాన శాఖ ఉన్నట్లుగా చెప్పారు. ప్రస్తుతం మిర్యాలగూడలో తయారీ కేంద్రాన్ని ప్రారంభించి అక్కడి పెద్దల సహకారంతో ప్రజలకు ఆయుర్వేద ఉత్పత్తులను అందిస్తున్నట్లుగా వెల్లడించారు. ఈ సందర్భంగా ప్రొప్రైటర్లు అతిథులను ఘనంగా సత్కరించారు.

# కేంద్ర బడ్జెట్ 2026 పాడి రైతులకు మహర్దశ



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : కేంద్ర ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన 2026 బడ్జెట్ భారతదేశ డైరీ మరియు పశుసంవర్ధక రంగాలలో ఒక చారిత్రాత్మక మార్పుకు నాంది పలికేలా ఉందని హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నారా బ్రాహ్మణి హర్షం వ్యక్తం చేశారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు, వ్యవసాయ రంగ స్థూల విలువ జోడింపులో 30 శాతం వాటా కలిగిన పాల ఉత్పత్తి రంగానికి ఈ బడ్జెట్ పెద్దపీట వేసిందని ఆమె పేర్కొన్నారు. తాము బడ్జెట్ కంటే ముందు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన పలు కీలక అంశాలను కేంద్రం పరిగణనలోకి తీసుకోవడం శుభపరిణామమని కొనియాడారు. పశువైద్య రంగంలో ఉన్న సిబ్బంది కొరతను తీర్చేందుకు కొత్తగా పశువైద్య కళాశాలలు, ఆసుపత్రులు మరియు ప్రయోగశాలల ద్వారా 20,000 మంది నిపుణులను అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించడం గొప్ప విషయమని బ్రాహ్మణి తెలిపారు. ప్రస్తుతం దేశంలో ఉన్న 68,000 మంది పశువైద్యుల సంఖ్యను 1.20 లక్షలకు పెంచాల్సిన అవసరం ఉందని, ఈ దిశగా ప్రభుత్వం వేసిన అడుగు పశువుల ఆరోగ్యం మరియు పాల దిగుబడిని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. ఈ మౌలిక సదుపాయాల కల్పన గ్రామీణ ప్రాంతాల్లోని రైతులకు ఎంతో మేలు చేస్తుందని ఆమె అన్నారు. ముఖ్యంగా పాడి రైతులకు రుణ ఆధారిత రాయితీలను పెంపొందించడం వల్ల పెట్టుబడులు పెరిగే అవకాశం ఉందని ఆమె అభిప్రాయపడ్డారు. హెరిటేజ్ ఫుడ్స్‌తో అనుబంధం కలిగి ఉన్న 3 లక్షల మందికి పైగా రైతులకు ఈ నిర్ణయం ఎంతో ఊరటనిస్తుందని పేర్కొన్నారు. తక్కువ వడ్డీకే రుణాలు అందడం వల్ల రైతులు ఆధునిక పశు సంవర్ధక పద్ధతులను అవలంబించడానికి, మెరుగైన పశువుల పోషణకు అవకాశం కలుగుతుందని, తద్వారా వారి ఆదాయం గణనీయంగా పెరుగుతుందని బ్రాహ్మణి ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వం కేటాయించిన ఈ నిధులు క్షేత్రస్థాయిలో రైతులకు చేరేలా చేయడంలో తాము భాగస్వాములు కావడానికి సిద్ధంగా ఉన్నామని ఆమె తెలిపారు. ఈ బడ్జెట్ కేటాయింపులు భారత్‌ను ప్రపంచ డైరీ రంగంలో అగ్రగామిగా నిలబెట్టడమే కాకుండా, స్థిరమైన మరియు సమగ్ర వృద్ధికి బాటలు వేస్తాయని స్పష్టం చేశారు. ప్రభుత్వ దూరదృష్టితో కూడిన ఈ ప్రణాళికలను సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా గ్రామీణ భారతం ఆర్థికంగా పురోగమిస్తుందని నారా బ్రాహ్మణి తన ప్రకటనలో పేర్కొన్నారు.

# కమలమ్మ ఇక లేరు!

ముషీరాబాద్ మేజర్ న్యూస్ : యాదగిరిగుట్ట ప్రధానార్చకుడిగా పనిచేసిన దివంగత అచ్చి వేణుగోపాలచారి సతీమణి కమలమ్మ 95 అంత్యక్రియలు సోమవారం బని సిలాల్ పేట హిందూ స్మశాన వాటికలో ముగిశాయి. చిక్కడపల్లి వివేక్ నగర్ లోని స్వగృహం నుంచి కమలమ్మ భౌతికాయని వైకుంఠ రతంలో తీసుకెల్లి కమలమ్మ కుమారుడు నరహరి అంతక్రియలు నిర్వహించారు. అంత్యక్రియలలో సికింద్రాబాద్ మాధవ్ నర్సింగ్ హోమ్ డైరెక్టర్ మోహనా చారి, అర్చి నర్సింగ్ హోమ్ డైరెక్టర్ యాదగిరి చారి, డాక్టర్ మితేష్, డాక్టర్ శ్రీనివాస్ చారి, డాక్టర్లు, జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర కోశాధికారి, ప్రముఖ జర్నలిస్ట్ చిలుకూరి అఖిలేష్, సమర్థ అసోసియేట్ డైరెక్టర్ వాసుదేవ్, తదితరులు పాల్గొన్నారు.